ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

5 వరంగల్

శనివారం 6 డిసెంబరు 2025

మహిళల కోసం రెండు ప్రైవేటు బిల్లులు

- లోక్‌సభలో ప్రవేశపెట్టిన ఎంపీ కడియం కావ్య
- తెలంగాణ నుంచి మూడు దశాబ్దాల కాలంలో మొదటి సారి
- మూజువాణి ఓటుతో బిల్లుల ఆమోదం

6



అడ్డంగా బుక్కైన అదనపు కలెక్టర్



ఏసీబీకి పట్టుబడిన హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్లు గౌస్, మనోజ్

- రూ.60వేల లంచం తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ
- ప్రైవేట్ పాఠశాల రెన్యూవల్ కోసం రూ.లక్ష లంచం డిమాండ్
- ఇన్‌చార్జి డీఈవో హోదాలో వెంకట్‌రెడ్డి ఒత్తిడి
- విసిగి వేసారి ఏసీబీని ఆశ్రయించిన బాధితుడు
- కలెక్టర్ చాంబర్ ముందే ఏసీబీ రహస్య ఆపరేషన్
- ఇద్దరు జూనియర్ అసిస్టెంట్లు సైతం పట్టివేత

వరంగల్ క్రైం/హనుమకొండ కలెక్టరేట్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఆయన జిల్లాకు అదనపు కలెక్టర్. పాలనను సక్రమంగా సాగించే కీలక బాధ్యతల్లో వున్న వ్యక్తి. అవినీతి, అక్రమాలను అదుపు చేయడంలో కీలకంగా వ్యవహరించాల్సిన ఉన్నతాధికారి. కానీ అయనే లంచం డబ్బులకు కక్కుర్తిపడి ఏసీబీకి అడ్డంగా దొరికిపోయాడు. కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో రూ.60వేల నగదు తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. ఈ సంఘటన హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం సాయంత్రం జరిగింది. ఆయనతో ఇద్దరు విద్యాశాఖ ఉద్యోగులు కూడా ఏసీబీ వలలో

(మిగతా 6లో..)

అవినీతి మకిలి..

ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డిపై గతంలోనే పలు అవినీతి ఆరోపణలున్నాయి. 2008లో నల్లగొండ జిల్లాలో రెవెన్యూశాఖలో పనిచేస్తున్న క్రమంలో ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నాడని ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. ఆ కేసు కొనసాగుతున్నట్లు ప్రస్తుత దర్యాప్తులో వెలుగులోకి వచ్చిందని ఏసీబీ డీఎస్పీ సాంబయ్య తెలిపారు. కాగా గతంలో పనిచేసిన పలు చోట్ల వెంకట్‌రెడ్డి అవినీతికి పాల్పడ్డట్లుగా ఆరోపణలు ఉండటం గమనార్హం.





నర్సంపేటలో బహిరంగ సభా వేదికపై అభివాదం చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం..
- పంచాయతీ ఎన్నికల్లో అభివృద్ధికి కృషి చేసేవాళ్లనే ఎన్నుకోవాలి
- చదువుకుంటే విద్యార్థుల తలరాతలు మారుతాయి
- రైతులు పండించే ప్రతీ గింజను కొనుగోలు చేస్తాం
- రైతు భరోసా, రుణమాఫీ అమలు చేశాం..
- సమ్మక్క-సారలమ్మ స్ఫూర్తితో రెండేళ్ల ప్రజాపాలన పూర్తి
- నర్సంపేట సభలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి



మాట్లాడుతున్న పొంగులేటి, బలరాంనాయక్, దొంతి మాధవరెడ్డి

హైదరాబాద్ తరహాలో వరంగల్ అభివృద్ధి

నర్సంపేట, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : హైదరాబాద్ తరహాలో వరంగల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. వరంగల్ జిల్లా నర్సంపేటలోని వైద్య కళాశాల సమీపంలో శుక్రవారం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. తొలుత నియోజకవర్గంలో రూ.531 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల సభలో ప్రసంగించారు. హైదరాబాద్ తరహాలో వరంగల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే బాధ్యతను తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. వరంగల్‌లో ఔటర్ రింగ్ రోడ్డుతోపాటు ఎయిర్‌పోర్టు, అండర్ డ్రెయినేజీ నిర్మాణం చేస్తామన్నారు.

రెండేళ్ల ప్రజాపాలన పూర్తి

వందల ఏళ్ల చరిత్ర కలిగిన సమ్మక్క-సారలమ్మల పోరాట స్ఫూర్తి, దొడ్డి కొమురయ్య, వీరనారి చాకలి ఐలమ్మ, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు, కాకతీయ యూనివర్సిటీ ఉద్యమాలు, ప్రొఫెసర్ జయశంకర్ స్ఫూర్తితో

(మిగతా 7లో..)

మందు సీసాలకు ఆశపడొద్దు..

హాఫ్, ఫుల్‌కు ఆశపడి ఓట్లు వేస్తే గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడుతుందని సీఎం అన్నారు. అందుకే గ్రామాభివృద్ధికి కృషి చేసే మంచి వ్యక్తులను సర్పంచ్‌లుగా ఎన్నుకుంటే, వారు మంత్రులు, ఎమ్మెల్యేలను కలిసి గ్రామాల అభివృద్ధికి పాటుపడతారని పేర్కొన్నారు. అలాంటి వారిని ఎన్నుకోవాలని సీఎం ప్రజలకు, మహిళలకు పిలుపునిచ్చారు.



నర్సంపేటలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి



విజయోత్సవ సభకు హాజరైన జనం

అర్ధరాత్రి వరకు కొనసాగిన నామినేషన్లు

మూడో విడత చివరి రోజు భారీగా తరలివచ్చిన అభ్యర్థులు

వరంగల్ సిటీ, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో మూడో విడత ఎన్నికల జరిగే ఖానాపురం, చెన్నారావుపేట, నర్సంపేట, నెక్కొండ మండలాల్లో శుక్రవారంతో నామినేషన్ల గడువు ముగిసింది. దీంతో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల కోసం నామినేషన్లు వేసేందుకు అభ్యర్థులు ఎన్నికల కార్యాలయాలకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఉదయం పది గంటల నుంచి అధికారులు నామినేషన్లను స్వీకరిస్తున్నప్పటికీ సాయంత్రం ఐదు గంటల వరకు కూడా ప్రక్రియ పూర్తి కాలేదు. దీంతో సాయంత్రం ఐదు గంటలలోపు కార్యాలయాలలో ఉన్నవారికి నామినేషన్లను వేసేందుకు అధికారులు అవకాశం కల్పించారు. ఫలితంగా అర్ధరాత్రి వరకు అధికారులు నామినేషన్లను స్వీకరించారు. మొదటి రోజు 51 మంది సర్పంచ్ అభ్యర్థులు, 73 మంది వార్డు స్థానాలకోసం నామినేషన్లు వేశారు. రెండో రోజు 193 సర్పంచ్, 576 వార్డు సభ్యుల నామినేషన్లు వేశారు. చివరి రోజు పెద్ద ఎత్తున అభ్యర్థులు రావడంతో నామినేషన్ల పర్వం అర్ధరాత్రి వరకు కొనసాగింది. ఎన్ని నామినేషన్లు వచ్చాయనే విషయం అధికారులు వెల్లడించలేదు.

నిబంధనలను పటిష్ఠంగా అమలు చేయాలి

- ఎన్నికల్లో సూక్ష్మ పరిశీలకుల విధులు కీలకం
- ఎన్నికల జిల్లా పరిశీలకుడు శివకుమార్ నాయుడు
- కలెక్టరేట్‌లో మైక్రో అబ్జర్వర్‌లకు శిక్షణ
- ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ సిబ్బంది కేటాయింపు



శిక్షణ శిబిరంలో మాట్లాడుతున్న శికుమార్ నాయుడు

హనుమకొండ కలెక్టరేట్, డిసెంబరు5(ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో సూక్ష్మపరిశీలకుల పాత్ర ఎంతో కీలకమని గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా పరిశీలకుడు శివకుమార్ నాయుడు అన్నారు. హనుమకొండలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం సూక్ష్మపరిశీలకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమార్ నాయుడు మాట్లాడుతూ.. సాధారణ పరిశీలకులు ఎలక్షన్ కమిషన్‌కు కన్నులవంటివారని, వీరి ద్వారానే ఎలక్షన్ కమిషన్ ఎన్నికల ప్రక్రియను పరిశీలిస్తారన్నారు. అందువల్ల సూక్ష్మపరిశీలకులు ఎన్నికల రోజు తగు జాగ్రత్తలతో ఉండి ఎన్నికల ప్రక్రియలో జరిగే ప్రతీ అంశం నిబంధనల ప్రకారం జరిగేలా పరిశీలించాలని, వాటికి సంబంధించిన రిపోర్టులను తయారుచేయాలని అన్నారు. అదేవిధంగా ఓట్ల లెక్కింపు కార్యక్రమం, ఉప సర్పంచ్ ఎన్నిక మొదలైనవి ఎలక్షన్ కమిషన్ నిబంధనల ప్రకారం జరిగేలా చూడాలన్నారు. హనుమకొండ జిల్లాలో మొత్తం 58 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించి 70మంది సూక్ష్మపరిశీలకులను నియమించామన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎన్నికల అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీరమాకాంత్, జిల్లా పరిషత్ సీఈవో రవి, తదితర అధికారులు పాల్గొన్నారు.

పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్

గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకుడు శికుమార్ నాయుడు, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్‌ల సమక్షంలో శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించారు. జిల్లాలోని భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డుస్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు,

(మిగతా 6లో..)

వాహనాల తనిఖీలో రూ.4.38 లక్షలు స్వాధీనం



చంద్రుగొండ క్రాస్ రోడ్ వద్ద అధికారులు స్వాధీనం చేసుకున్న నగదు

నెక్కొండ, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : వరంగల్ జిల్లా నెక్కొండ మండలం చంద్రుగొండ క్రాస్ రోడ్ వద్ద శుక్రవారం సాయంత్రం ఎన్నికల ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులు రూ.4.38 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. ఎలక్షన్ ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారి పుష్పలత తెలిపిన వివరాల ప్రకారం.. భద్రాది కొత్తగూడెం జిల్లా చింతలపాడు మండలం గుండాల గ్రామానికి చెందిన గాందర్ల సతీష్‌కుమార్, అతడి భార్య స్వప్న కారులో పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ వెళ్లి అక్కడి నుంచి కరీంనగర్‌కు వెళ్తున్నారు. ఈ క్రమంలో చంద్రుగొండ క్రాస్ రోడ్ వద్ద అధికారులు వారి వాహనాన్ని తనిఖీ చేయగా రూ.4.38 లక్షలు బయటపడ్డాయి. వాటికి సంబంధించి సతీష్‌కుమార్ ఆధారాలు చూపకపోవడంతో స్వాధీనం చేసుకున్నారు. ఆ సమయంలో కలెక్టర్ సత్యశారద కూడా ఉన్నారు. కాగా, సతీష్‌కుమార్ హైదరాబాద్‌లో వ్యాపారం చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ పి.రవి, పీసీ రమేశ్, జీపీవో రజినీకాంత్ ఉన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కొరడా

- బీఎన్ఎస్‌తో పాటు పంచాయతీరాజ్ చట్టంలో 'కోడ్' సెక్షన్లు
- జరిమానా, జైలు శిక్షలతో కఠినంగా చట్టాలు

7

కల్యాణ మండప పనుల్లో కదలిక

- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆదేశాలకు మోక్షం

6



గ్రానైట్ రాతి స్తంభాలను వేయిస్తంభాల ఆలయానికి తరలిస్తున్న సిబ్బంది

ఈశ్వరాచారి త్యాగాన్ని వృథాకానివ్వం

- శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్

6



అమరవీరుల స్థూపం వద్ద కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న బీసీ సంఘాల నాయకులు, బీఆర్ఎస్ నాయకులు

వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లి॥ వరంగల్

పరిపాలన కార్యాలయం ఇ.నెం.11-15-107, 'ఓ'సిటీ రోడ్, కాశిబుగ్గ, వరంగల్.
రిజిస్టర్ నెం.900/31.12.1994

డిమాండ్ నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002(రూల్స్)లోని 3(1)తో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (SARFASI Act) లోని సెక్షన్ 13(2) నిబంధనల ప్రకారం.

దిగువ సంతకము దారు వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లి॥ వరంగల్ యొక్క అధీకృత అధికారిగా (SARFAESI ACT, 2002) మరియు రూల్ 3(1)తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారులను వినియోగించి ఈ క్రింద ఇవ్వబడిన వివరాల ప్రకారము డిమాండ్ నోటీసులను దిగువ జాబితాలో గల రుణగ్రహీతలను/హామీదారులను కోరుతూ సదరు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద 60 రోజులలో నోటీసులో తెలిపిన మొత్తాలను తిరిగి చెల్లించవలసినదిగా జారీచేసినారు. నోటీసులను రుణగ్రహీతలకు మరియు వారి హామీదారులకు స్పీడ్‌పోస్ట్ ద్వారా బట్వాడా చేయడము జరిగినది. రుణగ్రహీతలు మరియు వారి హామీదారులు అప్పు బకాయిలు / వాయిదాలు / వడ్డీ తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ క్రింద తెలిపిన తేదీల నాటికి మీ అప్పు ఖాతాలను RBI వారి మార్గదర్శకాలకు అనుగుణంగా NPA ఖాతాలుగా వర్గీకరించనైనదిగా తెలియజేయడమైనది. సదరు తేదీనాటికి దిగువ చూపిన ప్రకారం మీ అకౌంట్‌లో బకాయి మొత్తమును SARFAESI ACT 2002 డిమాండ్ నోటీసు రూల్ 3(1)లోని నిబంధనల ప్రకారము ఈ ప్రచురణ నుండి 60 రోజులలో అప్పు మొత్తమును చెల్లించవలసినదిగా రుణగ్రహీతలను / హామీదారులను కోరడమైనది.

ఋణం యొక్క తిరిగి చెల్లింపు కొరకు సెక్యూరిటీగా ఈ దిగువ తెలిపిన ఆస్తులను సంబంధిత రుణగ్రహీతలు / హామీదారులు బ్యాంకునకు తనఖా పెట్టబడినవి.

NGO'S COLONY బ్రాంచ్ బాకీదారులు

క్ర. సం.	చిరునామాతో రుణగ్రహీతల పేరు	హామీదారులు	NPA తేది	డిమాండ్ నోటీసు ప్రకారము క్లెయిమ్ చేయబడిన మొత్తం
1.	Ac.No.200720640000019 M/s. రమేష్ రెస్టారెంట్ & బార్ ప్రొ. శ్రీ వేముల విష్ణు S/o. వీరస్వామి ఇ.నెం.3-10-128, రెడ్డికాలనీ, హన్మకొండ.	1) శ్రీమతి వేముల అలియాస్ దొనికెన జ్యోతి W/o. వేముల విష్ణు ఇ.నెం.3-10-128, రెడ్డికాలనీ, హన్మకొండ. 2) శ్రీ కొమ్మెర సంతోష్ కుమార్ S/o. భద్రయ్య ఇ.నెం.13-6-118, మట్టెవాడ, వరంగల్.	30-06-2025	రూ. 41,61,120/- (తేది : 18.11.2025 నాటికి)
	సెక్యూర్డ్ ఆస్తి వివరములు : శ్రీ వేముల విష్ణు గారికి చెందిన RCC Building ఇ.నెం.3-10-178, విస్తీర్ణము 177.77 చ.గ. వికాస్ నగర్, రెడ్డి కాలనీ, హన్మకొండ, వరంగల్ మున్సిపల్ లిమిట్స్‌లో కలది. హద్దులు : ఉత్తరం : ఇ.నెం.3-10-127, శ్రీ దేవేందర్ రావు గారి ఇల్లు, దక్షిణం : ఇ.నెం.3-10-129, శ్రీ కె. జయప్రకాశ్ గారి ఇల్లు, తూర్పు : 40 ఫీట్ల రోడ్, పడమర : 15 ఫీట్ల వైడ్ లేన్.			

HANUMAKONDA బ్రాంచ్ బాకీదారులు

క్ర. సం.	చిరునామాతో రుణగ్రహీతల పేరు	హామీదారులు	NPA తేది	డిమాండ్ నోటీసు ప్రకారము క్లెయిమ్ చేయబడిన మొత్తం
2.	TL A/c.200318570000036 & SOD - OM A/c.200320640000038 M/s. బాలాజీ ఎంటర్‌ప్రైజెస్ H.P. గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ ఇ.నెం.1-7-874/ఎ, హంటర్‌రోడ్, హన్మకొండ. పార్ట్‌నర్స్ : 1) శ్రీ పింగిలి వెంకటేశ్వర్ రావు S/o. కీ.శే. మృత్యుంజయరావు 2) శ్రీమతి పింగిలి రమాదేవి W/o. శ్రీ పింగిలి వెంకటేశ్వర్ రావు ఇ.నెం.2-5-350, నక్కలగుట్ట, హన్మకొండ. ప్రస్తుత చిరునామా : ఇ.నెం1-9-1235/25, ఫ్లాట్ నెం.501, శ్రీనివాస నిలయం, రామారావు కాలనీ, విష్ణుప్రియ గార్డెన్స్ దగ్గర హంటర్ రోడ్, హన్మకొండ.	1) శ్రీ ఉమ్మెతంల సుదీశ్వర్ రావు తండ్రి : నర్సింహారావు ఇ.నెం.2-5-246, నక్కలగుట్ట, హన్మకొండ. 2) శ్రీ వేలూరి మాధవ్, తండ్రి : రమేష్ ఇ.నెం.23-6-263/ఎ, హంటర్‌రోడ్, శాయంపేట, హన్మకొండ. 3) శ్రీ సాంగ్వికర్ రాజేశ్వర్ రావు తండ్రి : వెంకట్‌రావు, ఇ.నెం.15/బి, ఏపిహెచ్‌బి కాలనీ, నిర్మల్-504106	1) TL A/c. On 24.05.2020 2) SOD - OM A/c. On 14.04.2020	1) రూ. 87,85,386/- (25.11.2025 నాటికి) మరియు 2) రూ.55,73,972/- (25.11.2025 నాటికి) మొత్తము అప్పు బాకీ రూ. 1,43,59,358/- (25.11.2025 నాటికి)
	సెక్యూర్డ్ ఆస్తి వివరములు : శ్రీ పింగిలి వెంకటేశ్వర్ రావు గారికి చెందిన ఓపెన్ ల్యాండ్ మరియు LPG స్టోరేజ్ షెడ్ / గోడౌన్, కాజీపేట జాగీర్, గ్రామం. సర్వే నెం.264, మండలం: హన్మకొండ, (ప్రస్తుతము కాజీపేట్ మండలం)లో కలది. విస్తీర్ణము ఎ.0.13 గుంటలు Or 1573 చ.గజ. హద్దులు : తూర్పు : ఇతరుల వ్యవసాయ భూమి, పడమర : బండారి లక్ష్మీ వ్యవసాయ భూమి సర్వే నెం.264, ఉత్తరం : 40 ఫీట్ల రోడ్, దక్షిణం : శ్రీమతి బందెల నర్సమ్మ గారి వ్యవసాయ భూమి			
3.	SOD - OM A/c.200320640000013 M/s. శ్రీ రాఘవేంద్ర బయోటెక్ ఇండస్ట్రీస్, ప్రొ॥ శ్రీ పొనుగోటి విద్యనాథ రావు, తండ్రి : వెంకటరామారావు, ఇ.నెం.35-3-1326, వాటర్ ట్యాంక్ వెనుక, రోడ్ నెం.1, శ్రీ వెంకటేశ్వర కాలనీ, గోపాలాపూర్, హన్మకొండ.	1) శ్రీమతి పొనుగోటి మంజుల భర్త : శ్రీ పొనుగోటి విద్యనాథరావు, ఇ.నెం.35-3-1326, వాటర్‌ట్యాంక్ వెనుక, రోడ్ నెం.1, శ్రీ వెంకటేశ్వర కాలనీ, గోపాల్‌పూర్, హన్మకొండ. 2) శ్రీ మరిపెల్లి యశ్వంత్ తండ్రి : రమేష్, ఇ.నెం.35-3-1326, వాటర్‌ట్యాంక్ వెనుక, రోడ్ నెం.1, శ్రీ వెంకటేశ్వర కాలనీ, గోపాల్‌పూర్, హన్మకొండ.	30.12.2024	రూ. 81,03,493/- (25.11.2025 నాటికి)
	సెక్యూర్డ్ ఆస్తి వివరములు : **Property No.1** శ్రీమతి పొనుగోటి మంజుల గారికి చెందిన ఓపెన్ ప్లాట్, 491, చ.గజ. GWMC limits, లో కలది, సర్వే నెం.123, హసన్‌పర్తి గ్రామం మరియు మండలం, జిల్లా : హనుమకొండ. హద్దులు: తూర్పు: అమ్మినవారి భూమి, పడమర: ఇతరుల భూమి, ఉత్తరం: ఎ. కుమారస్వామి గారి ఓపెన్ ప్లాట్, దక్షిణం: విజయలక్ష్మి గారి ఓపెన్ ప్లాట్. **Property No.2** శ్రీమతి పొనుగోటి మంజుల గారికి చెందిన ఓపెన్ ప్లాట్, 190, చ.గజ. GWMC limits, లో కలది, సర్వే నెం.123, హసన్‌పర్తి గ్రామం మరియు మండలం, జిల్లా : హనుమకొండ. హద్దులు: తూర్పు: అంబాల రోడ్, పడమర: శ్రీమతి పొనుగోటి మంజుల గారి ప్లాట్, ఉత్తరం: ఎ. కుమారస్వామి గారి ఓపెన్ ప్లాట్, దక్షిణం: విజయలక్ష్మి గారి ఓపెన్ ప్లాట్.			

పైన తెలిపిన తేదీ నుండి అంగీకరించిన ప్రకారముగా కాంట్రాక్టుచువల్ రేట్ల వంతున తదుపరి వడ్డీతో సహా చెల్లించవలసినదిగా గమనించగలరు.

ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలో పైన తెలిపిన మొత్తము మరియు దానిపై కాంట్రాక్టుచువల్ వడ్డీ రేట్‌తో సదరు మొత్తము చెల్లించవలసిందిగా ఇందుమూలముగా మిమ్మల్ని కోరడమైనది. లేని యెడల పైన తెలిపిన సెక్యూరిటీని అమలుచేయుటకు SARFAESI ACT చట్టము ప్రకారము తదుపరి చర్య చేపట్టుటకు దిగువ సంతకందారు కట్టుబడి ఉంటారు. సెక్యూరిటీ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయము కొరకు సంబంధిత చట్టములోని 13(8)లోని నిబంధనలను గమనించవలసినదిగా రుణగ్రహీతలను/హామీదారులను కోరడమైనది.

ప్రదేశం : వరంగల్.
తేది : 05.12.2025

సం/- అధీకృత అధికారి
వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లి.,

దివ్యాంగ విద్యార్థుల్లో సృజనాత్మకత ఎక్కువ


ప్రతిభా దివ్యాంగ విద్యార్థులతో అధికారులు

జఫర్‌గడ్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : దివ్యాంగ విద్యార్థుల్లో సృజనాత్మకత దాగి ఉంటుందని, అందుకే ఎంతోమంది విజయాలు సాధించారని జిల్లా ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ కో-ఆర్డినేటర్ నాగరాజు అన్నారు. ప్రపంచ దివ్యాంగ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం జఫర్‌గడ్‌లో దివ్యాంగ విద్యారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దివ్యాంగ విద్యారులు చదువులో రాణిస్తూ ఒకేషనల్ శిక్షణ ద్వారా స్వయం ఉపాధి పొందవచ్చన్నారు. ప్రభుత్వం వారి ఎదుగుదలకు సహాయం అందిస్తోందని, వినియోగించుకోవాలని సూచించారు. కాగా, ప్రతిభా దివ్యాంగ విద్యర్థులకు బహుమతులను అందించారు. ఈ సమావేశంలో పీఎస్ హెచ్ఎం భాస్కర్, శ్రీనివాస్, రిసోర్స్ పర్సన్లు దుస్స లక్ష్మణ్, మల్లికార్జున్, శివకృష్ణ, రాజ్‌కుమార్, సీఆర్‌పీ స్వామి పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల వద్ద వసతులు కల్పించాలి


పోలింగ్ కేంద్రాల వివరాలు తెలుసుకుంటున్న ఆర్డీవో గోపిరామ్

నర్మెట, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): నర్మెట మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు పూర్తి స్థాయి వసతులు కల్పించాలని ఆర్డీవో గోపిరామ్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని, డిస్ట్రిబ్యూషన్ కేంద్రం (మోడల్ స్కూల్)ను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడలన్నారు. విద్యుత్ సౌకర్యం ఉండేలా చూడలన్నారు. మండలంలో ఎన్ని పోలింగ్‌కేంద్రాలు ఉన్నాయని వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ మొహసీన్‌ముజ్తాబా, ఎంపీడీవో కావ్యశ్రీనివాసన్ పాల్గొన్నారు.

కేయూ పరీక్షల నియంత్రణాధికారిగా రాజేందర్ కొనసాగింపు

కేయూ క్యాంపస్ డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ కట్ల రాజేందర్‌ను మరోఏడాది పాటు కొనసాగిస్తూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. పరిపాలన భవనంలో కేయూ వీసీ ప్రొఫెసర్ కె.ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రంలు రాజేందర్‌కు ఉత్తర్వులు అందచేశారు. రాజేందర్‌ను పలువురు అభినందించారు.



WANTED
★ For Mahabubabad Mithra Suzuki T/W Showroom Required Experienced Male/ Female Sales Manager/Executives. Cont : 9441903629 & 9177996556
AJW-6669

WANTED
★ హన్మకొండ వరంగల్, అరెపల్లి అయ్యప్ప గుడి దగ్గర పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం : 11,000 నుండి 15,000. సం॥ప్ర॥ 9000463426
AJW-257217

WANTED
★ వడ్ల ఆయన (కార్పెంటర్) కావలెను పద్మావతి ఫర్నీచర్ షాప్ శివనగర్ వరగల్. జీతం18000/- to 23000/- సెల్: 9248032526
AJM-14270

అర్జెంటుగా కావలెను
★ హనుమకొండలోని ప్రముఖ హాస్టల్‌లో పనిచేయుటకు అనుభవం కలిగిన లేడీ వార్డెన్స్ మరియు అకౌంటెంట్ అర్జెంటుగా కావలెను. సం॥ప్ర॥ 9392068887.
AJW-257175

SERVICES
★ రేకుల ఇల్లు, ప్లాటు పైన, బిల్డింగ్ పర్చేజ్, IT Returns మార్టిగేజ్, పర్సనల్ లోన్స్ Govt & Pvt ఉద్యోగులు ఇప్పించబడును. బాలాజీ ఫైనాన్స్, కాకతీయ థియేటర్ దగ్గర, వరంగల్. సం॥ప్ర॥ 8522825358, 7416374863
AJW-257171

వెల్నెస్ కోచ్‌లు కావలెను
★ ఈ రోజు మీ వ్యాపారాన్ని ప్రారంభించండి. పార్ట్‌టైమ్ /ఫుల్‌టైమ్. మంచి ఆరోగ్యం /మెరుగైన ఆదాయం. మెరుగైన జీవితం. సం॥ప్ర॥ 9177504048
AJW-257173

CHANGE OF NAME
★ **I, KONDETI LUCKY, S/o. KONDETI UPENDER (Old Name)** H.No. 5-5-32, Near Bus Stand Kesamudram (Vill), Kesamudram (Mdl), Dist : Mahabubabad, T.G - 506112, I have Changed my name as **KONDETI ADVIKA, S/o. KONDETI UPENDER (New Name)** For all future purposes.
AJW-243483

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు రూ. 250/- మాత్రమే. అదనపు లైనుకు రూ. 45/-
గమనిక : మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.

PLOTS FOR SALE
★ Kuda Layout plots for sale and Independent Houses for Sale Near gorrekunta, Potharajupally, Warangal. Cont : Srikanth. 7013397258
AJW-257167

PLOT FOR SALE
★ రేగొండ నందు రేగొండ to భూపాలపల్లి మెయిన్ రోడ్ రేగొండ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న 305 గజాలు గల ఫ్లాట్ అమ్మబడును. సం॥ప్ర॥ 9908719953
AJW-257068

LAND FOR SALE
★ వరంగల్ అర్బన్ J.B.Nagar చంద్రవదన్ కాలనీ, చింతాల్, 275 గజల స్థలంనికి ఇరువైపుల సీసి రోడ్డు కలదు, అమ్మబడును. సం॥ప్ర॥ 9391396683, 9160550330, 9963577177
AJW-257219

HOUSES FOR SALE
★ New Independent Houses for Sale Johar Colony Road, Surendrapuri Colony, Near Konda Murali Guest House 30 Feet Road. 242 Yds. 2BHK, Pooja and Drawing Room. Cont : Srinivas Nalluri : 9849012675
AJW-257168

HOUSES FOR SALE
★ New Independent Houses for Sale Near BGR Garden Chinthagattu Goshala East face 40 Feet Road 220 yads 2 Houses & West face 40 feet Road 2 Houses, 2BHK, Pooja & Drawing Room. Cont : Srinivas Nalluri : 9849012675
AJW-257168

అమ్మబడును
★ హనుమకొండ, శాయంపేట బస్‌స్టాప్ దగ్గరలో గల మా ఆఫీస్‌లోని ఫర్నీచర్ అమ్మబడును. సం॥ప్ర॥ 9440714846.
AJW-257117

SHUTTERS FOR SALE
★ హనుమకొండ చౌరస్తా మహేంద్ర క్లాత్ షోరూం ప్రక్కన గల్లీలో SSN Reddy కాంప్లెక్స్ నందు 1st ఫ్లోర్‌లో 3 కమర్షియల్ షట్టర్స్ అమ్మకానికి కలవు. సం॥ప్ర॥ సెల్ : 8686778662.
AJW-446

ప్రకటనల కొరకు సంప్రదించండి
హన్మకొండ
9985400013
8978510273
9985411677
వరంగల్
9949638376
9985408173
జనగామ
9866431354
మహబూబాబాద్
9985418040
తొర్రూర్
9985418040
నర్సంపేట
9949638376
భూపాలపల్లి
9985401232
పరకాల
9985401232

ఎవరిదో పైచేయి?

- ఆసక్తిరేపుతున్న పాలకుర్తి జీపీ ఎన్నికలు
- దయాకర్‌రావు, యశస్వినిరెడ్డికి ప్రతిష్ఠాత్మకమే..
- పట్టు నిలుపుకోవాలని చూస్తున్న వామపక్షాలు
- వినూత్న తీర్పునిస్తున్న ఓటర్లు


పాలకుర్తి గ్రామ పంచాయతీ భవనం

పాలకుర్తి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : సర్పంచ్ ఎన్నికలు పాలకుర్తి నియోజకవర్గంలో ఆసక్తిగా మారింది. అటు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఇటు ప్రస్తుత ఎమ్మెల్యే యశస్వినీరెడ్డికి ప్రతిష్ఠాత్మకంగా మారింది. స్థానిక ఎన్నికల్లో పైచేయి సాధించి పట్టు నిలుపుకోవాలని కాంగ్రెస్, బీఆర్‌ఎస్ యత్నిస్తుండగా, వామపక్షాలు సైతం తమ ఉనికిని చాటుకోవాలని చూస్తున్నాయి. చారిత్రక నేపథ్యం ఉన్న పాలకుర్తి పంచాయతీ ఎన్నికలపై అందరి దృష్టిపడింది. అత్యధిక కాలం పాలకుర్తి కమ్యూనిస్టుల ఏలుబడిలో ఉంది. పార్టీ రహిత ఎన్నికలైనప్పటికి రాజకీయ పార్టీల మద్దతుతోనే ఎన్నికల్లో గెలుస్తున్నారు. గ్రామ పంచాయతీ ఏర్పడిన నాటి నుంచి సీపీఐ రెండు సార్లు, సీపీఎం మూడుసార్లు, కాంగ్రెస్ రెండు సార్లు గెలుపొందగా, గత పదేండ్ల కిందట టీడీపీ, సీపీఎం, కాంగ్రెస్ చీలిక వర్గం మద్దతుతో ఒక సారి విజయం సాధించింది. గత ఐదేండ్ల కిందట బీఆర్‌ఎస్ పార్టీ మొదటి సారిగా గెలుపొందింది.

అంతుచిక్కని ఓటరు నాడి..

1956-59వరకు మొదటి గ్రామ సర్పంచుగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు అంకిరెడ్డి సోమయ్య ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) నుంచి గెలుపొందారు. 1959- 64 వరకు రెండో సర్పంచుగా గుండా సోమయ్య (బిజెపి), వీరమనేని కిషన్‌రావు 1964-81 వరకు, చిట్యాల రాంచంద్రం 1981-2001 వరకు సుదీర్ఘకాలంగా పనిచేశారు. 2001-06 వరకు గంగు కృష్ణమూర్తి, 2006-11 వరకు కమ్మగాని ఆంజనేయులు, 2013-18 వరకు అంగడి అంజమ్మ, 2019-24 వరకు వీరమనేని యాకాంతరావు సర్పంచుగా పనిచేశారు. తొలి సర్పంచ్‌గా అంకిరెడ్డి సోమయ్య (సీపీఐ) చరిత్ర సృష్టించగా, సుదీర్ఘ కాలం పని చేసి హ్యాట్రిక్ సర్పంచ్‌గా చిట్యాల రామచంద్రం(సీపీఎం) రికార్డు నెలకొల్పారు. తొలి మహిళ, ఏకైక మహిళ సర్పంచ్‌గా అంజమ్మ (టీడీపీ ఒక పర్యాయం మాత్రమే) గెలిచిన చరిత్ర ఉంది. ఒక పర్యాయం మాత్రమే కాంగ్రెస్ పార్టీ నుంచి ఆంజనేయులు గెలిచారు. గత ఐదేండ్ల కిందట రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్ పార్టీ నుంచి వీరమనేని యాకాంతరావు విజయకేతనం ఎగురేశారు. మిగతా కాలమంతా ప్రతిపక్షాలకే పాలకుర్తి ప్రజలు పట్టం గట్టడం విలక్షణ తీర్పుకు అభ్యుదయాత్వానికి ప్రతీక.

సీపీఎం, బీఆర్‌ఎస్ హయాంలోనే అభివృద్ధి ..

సీపీఎం నేతృత్వంలో 1981 నుంచి 2001 వరకు మూడు పర్యాయాలు సర్పంచుగా ఎన్నికైన చిట్యాల రాంచంద్రం హయాంలోనే పాలకుర్తి అభివృద్ధి చెందింది. వంద పీట్ల రోడ్డు, అంగడి ఏర్పాటు లాంటి కీలకమైన పనులు చేయడం ద్వారా వామపక్ష పార్టీ 20ఏండ్లు అధికారంలో ఉండ గలిగింది. ఆ తర్వాత ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గంగు కృష్ణమూర్తి కొంత మేర అభివృద్ధి జరిగింది. 2001లో ఓడిపోయిన సీపీఎం మళ్లీ పోటిచేయలేని స్థితికి చేరుకోగా, ఆ స్థానాన్ని కాంగ్రెస్ ఆక్రమించుకుని రెండు సార్లు గెలువగా, మూడో సారి టీడీపీకి అవకాశం దక్కింది. గత కిందట ఐదేండ్ల బీఆర్‌ఎస్ గెలిచింది. పాలకుర్తిలో రాజీవ్ చౌరస్తా నుంచి నాలుగు రోడ్లను విస్తరించి రోడ్డు పనులు చేశారు. వ్యవసాయ మార్కెట్ యార్డు లాంటి అభివృద్ధి పనులు బీఆర్‌ఎస్ పాలనలో జరిగాయి.

తాటిచెట్టుపై నుంచి పడి గీత కార్మికుడి మృతి


సోమన్న (ఫైల్)

పాలకుర్తి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ప్రమాదవ శాత్తు తాటిచెట్టుపై నుంచి పడి గీత కార్మికుడు మృతి చెందిన ఘటన పాలకుర్తిలో చోటు చేసుకుంది. గురు వారం సాయంత్రం ప్రమాదం చోటుచేసుకోగా ఎవరూ గుర్తించకపోవడంతో శుక్రవారం వెలుగు చూసింది. ఎస్సై దూలం పవన్‌కుమార్ కథనం ప్రకారం. పాలకుర్తి కి చెందిన కమ్మగాని సోమన్న (35) కులవృత్తి చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. రోజులాగే గురువారం సాయంత్రం తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా జారి కిందపడి మృతి చెందాడు. ఈ విషయాన్ని ఎవరూ గుర్తించ లేదు. రాత్రయినా సోమన్న ఇంటికి రాకపోవడం కుటుంబ సభ్యులు బంధువులు, గీత కార్మికుల వద్ద ఆరా తీసినా ఆచూకీ లభించలేదు. శుక్రవారం తెల్లవారు జామున వ్యవసాయ పనులకు వెళ్లిన రైతులకు తాడి చెట్టు కిందపడి ఉన్న మృతదేహాన్ని చూసి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. దీంతో వారు కన్నీరుమున్నీరయ్యారు. సోమన్నకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

ఎన్నికల వేళ పల్లెలకు భారీగా మద్యం తరలింపు


మద్యం తరలించేందుకు వైన్స్ ఎదుట నిలిపిన వాహనాలు

బచ్చన్నపేట, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల వేళ పంచేందుకు అభ్యర్థులు గ్రామాలకు పెద్ద ఎత్తున మద్యంను తరలిస్తున్నారు. 14న బచ్చన్నపేట మండలంలో గ్రామ పంచాయితీ ఎన్నికలు ఉండటంతో అభ్యర్థులు మద్యం పంచేందుకు ముందు జాగ్రత్తగా తరలిస్తున్నట్టు తెలిసింది. గుర్తులు కేటాయింపు జరగకున్నా బరిలో నిలుస్తున్న అభ్యర్థులు ముందస్తుగా ఆర్భాటంగా ప్రచారం ప్రారంభించటంతో, వెంట వచ్చిన వారికి రోజు మర్యాద కోసం మద్యంను అందిస్తున్నారు. దీంతో వైన్స్‌ల వద్ద అభ్యర్థుల తరుపున మద్యం తీసుకెళ్లేందుకు వచ్చే వారి సంఖ్య పెరిగిపోయింది. గ్రామాల్లో బెల్ట్ షాపులు మూతపడటంతో, వాటిని నిర్వహించే వారిని పోలీసులు ముందసుగా బైండోవర్ చేయటంతో అభ్యర్థులు తమ అనుచరుల ద్వారా మద్యాన్ని తెప్పించుకుంటూ డంప్ చేస్తున్నారని ప్రచారం జరుగుతోంది.

కేయూ జంతుశాస్త్రం బీవోఎస్‌గా షమిత

కేయూ క్యాంపస్ డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): కేయూ జంతు శాస్త్రం పాఠ్య ప్రణాళిక సంఘం ఛైర్‌పర్సన్‌గా షమిత నియమ తులయ్యారు. ఈ మేరకు కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం ఉత్తర్వులు జారీచేశారు. రెండేళ్లకాలానికి పదవిలో కొనసాగుతారు. కేయూ పరిపాలన భవనంలో కేయూ వీసీ ప్రొఫె సర్ కె.ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ వల్లూరి రామచంద్రంలు షమితకు అందచేశారు. ఇప్పటి వరకు బీవోఎస్‌గా కొనసాగిన ఈసం నారాయణను నుంచి షమిత బాధ్యతలు చేపడుతారు. షమితను పలువురు అభినందించారు.

ఎలచ్చన్లు ఏడాదికోసారి వస్తే ఎంత బాగుండునో...

రఘునాథపల్లి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : గ్రామ పంచాయితీ ఎలచ్చన్లు దసరా పండుగొలే ఏడాదికోసారోస్తే ఎంత బాగుండునో అంటూ పలు గ్రామాల ప్రజలు తమలో తాము అనుకుంటు న్నారు. రెండు రోజుల్నుంచి సర్పంచ్ అభ్యర్థులుగా పోటీచేసే అభ్యర్థులు హంగూఆర్భాటాలతో ప్రచారం నిర్వహిస్తు న్నారు. ఎల చ్చన్ల పేరుతో ఎలాంటి వ్యవసాయ పనులు లేని సమయంలో సైతం ఒక్కొక్కరికి రూ.200 నుంచి రూ.300 కూలీ కేవలం రెండు గంటల పాటు ఆడుతూ... పాడుతూ ప్రచారంలో పాల్గొంటే రావడం అందరికి ఖుషిగా ఉంది. ఈ ఎలచ్చన్ల పండుగ దసరా పండుగోలే.. ఏడాదికోసారోస్తే ఎంత బాగుండునోనని అనుకుంటు న్నారు. డప్పు చప్పుళ్లతో పాటు.. మహిళల కోలాటాల మధ్య ఆర్భాటంగా రెండు చేతులతో దండం పెడుతూ నేను గెలిస్తే ఊర్లో దుర్గమ్మ గుడి కట్టిస్తా.. పండుగకు సరిపోను మటన్.. మందు ఇప్పిస్తా అంటూ ఊకదంపుడు ఉపన్యాసలతో ఊదరగొడుతున్నారు. నిన్న.. మొన్న వరకు ప్రజల వైపు కన్నెత్తి చూడని ప్రస్తుత సర్పంచ్ అభ్యర్థులు ఇప్పుడు మాత్రం.. అవ్వా.. అమ్మ.. తాత.. అక్కా.. చెల్లి.. తమ్మి.. బాగున్నావా అంటూ ప్రేమను ఒలకబోస్తున్నారు.

ఎలచ్చన్ల పుణ్యమా అంటూ పొద్దున్నే ఛాయ్ తాగమంటుం డ్రు.. పగటి పూట తిండి తినమంటుండ్రు.. రాత్రి పూట మందు తాగమంటుండ్రు.. ఎవ్వరు కనిపించిన చేతులెత్తి దండం పెడు తుండ్రు.. ఇదంతా ఎలచ్చన్లు అయిపోయేంతా వరకే.. ఓట్ల పండు గ అయిపోయినంక.. వీళ్ల కంటికికనిపిస్తే ఒట్టు.. అయినా గీళ్లను నమ్ముకుంటే మన బతుకు బస్టాండ్ అవుతది.. మనపని మనం చేసుకుందాం... ఎవలు గెల్తే మనకేంది.. మన బతుకులు గింతే అంటూ ఓటర్లు గొణుక్కుంటున్నారు.

పేరూరులో రచ్చకెక్కిన వర్గపోరు

- కాంగ్రెస్ మద్దతుతో నామినేషన్ వేసిన గొడ్డె వరలక్ష్మి
- మరో వర్గం నుంచి గొడ్డె సరోజిని నామినేషన్


కాంగ్రెస్‌లోని ఓ వర్గానికి మద్దతుగా ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

వాజేడు, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): వాజేడు కాంగ్రెస్ పార్టీలో వర్గ పోరు రచ్చకెక్కింది. పంచాయతీ ఎన్నికల్లో పార్టీలో అంతర్గత పోరు కార్యకర్తలకు తలనొప్పి తెప్పిస్తోంది. మండలంలో ఇప్పటికే భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య వర్గానికి, ప్రస్తుత ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుల వర్గం ఆధిపత్యం నడుస్తుంది. ఓ బలమైన సామాజిక వర్గం నాయకులు ఎమ్మెల్యే వెంకట్రావు వెంట నడుస్తుండగా, మిగిలిన సామాజిక వర్గం నాయకులు మాజీ ఎమ్మెల్యే వీరయ్యకు సపోర్టుగా రాజకీయాలు చేస్తున్నారు. పంచాయతీ ఎన్నికల్లో ఈ వర్గపోరు మండలంలో చర్చనీయాంశమైంది. మండల వ్యాప్తంగా జరుగుతున్న పంచాయతీ ఎన్నికల్లో కొన్ని పంచాయతీలలో ఈ వర్గపోరు కార్యకర్తలను అయోమయానికి గురిచేస్తోంది. ముఖ్యంగా మండలంలోని పేరూరు పంచాయతీలో రాజకీయాలు ఆసక్తిగా మారాయి. కాంగ్రెస్ మద్దతులో తొలుత పేరూరు సర్పంచ్ అభ్యర్థిగా గొడ్డె వరలక్ష్మి నామినేషన్ దాఖలు చేశారు. ఈ క్రమంలో కాంగ్రెస్‌లోని మరో వర్గం నాయకులు శుక్రవారం బీఆర్‌ఎస్ మద్దతుతో పేరూరులో కాంగ్రెస్ ముఖ్య నాయకుడి తల్లి గొడ్డె సరోజిని నామినేషన్ దాఖలు చేయటంతో కాంగ్రెస్‌లో వర్గపోరు బహిర్గతమైంది. ఆ పంచాయతీలో ఓటర్లు ఎవరికి ఓటు వేయాలోనని డైలమాలో పడ్డారు. గొడ్డె శరత్ తల్లికి మద్దతుగా బీఆర్‌ఎస్ నాయకులు భారీ ర్యాలీతో నామినేషన్ వేయటం గమనార్హం. శరత్ తల్లి సరోజిని గెలిస్తే బీఆర్‌ఎస్‌కు 6 వార్డులు, ఉపసర్పంచ్ పదవి ఒప్పందం జరిగింది. మరో వర్గం నాయకులు సర్పంచ్‌కు, 10 వార్డులకు నామినేషన్లు వేశారు. దీంతో రెండు వర్గాల మధ్య ఎన్నికల పోరు ఎలా ఉండబోతుందని ఆసక్తిగా మారింది.

ఇదిలా ఉండగా ఇదే పంచాయతీకి మరో స్వతంత్ర అభ్యర్థి గొడ్డె కృష్ణకుమారి నామినేషన్ దాఖలు చేయటం విశేషం. పేరూరు మాజీ సర్పంచ్ యాలం సరస్వతి బీఆర్‌ఎస్‌ను వీడి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న నేపథ్యంలో పేరూరులో రాజకీయం వేడెక్కింది. మండల వ్యాప్తంగా పేరూరులో చోటు చేసుకుంటున్న పరిణామాలపై చర్చ జరుగుతోంది. ఇదిలా ఉండగా మండలంలోని మరో పంచాయతీ కొంగాలలో సైతం ఇలాంటి సంఘటనే చోటు చేసుకుంది. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొల్లె డెనార్జునరావు ఆ పార్టీ అభ్యర్థికి కాకుండా మరో అభ్యర్థికి మద్దతు ఇస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో మండలంలో కాంగ్రెస్ రెండు వర్గాలుగా చీలిపోయి ఎవరి అభ్యర్థులను వార్లు నిలబెడుతున్నట్లు తెలుస్తుంది. నామినేషన్ల ఉపసంహరణకు ఇంకా గడువు ఉండటంతో బుజ్జగింపులు ఉంటాయా.. లేక ఎన్నికల బరిలో నిలుస్తారా.. అని వేచి చూడాల్సిందే.

సర్పంచ్ బరిలో ముగ్గురు వీవోఏలు

కన్నాయిగూడెం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్)లో సిరివెన్నెల మండల సమాఖ్యలో వీవోఏలుగా పనిచేస్తున్న ముగ్గురు వ్యక్తులు సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు తమ ఉద్యోగాలకు రాజీనామా చేసి శుక్రవారం నామినేషన్స్ వేశారు. ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం ముప్పనపల్లిలోని జ్ఞానజ్యోతి గ్రామైక్య సంఘంలో వీవోఏగా విధులు నిర్వహిస్తున్న తిప్పనపల్లి లక్ష్మయ్య, ఐలాపూర్‌లోని శ్రీ సమ్మక్క గ్రామైక్య సంఘంలో వీవోఏగా పనిచేస్తున్న పీరీల సురేష్, సింగారం గ్రామంలోని సడలమ్మ గ్రామైక్య సంఘంలో వీవోఏగా ఉన్న కుర్సం రమాదేవిలు శుక్రవారం సర్పంచ్ స్థానాలకు నామినేషన్లు దాఖలు చేశారు. ముప్పనపల్లికి చెందిన తిప్పనపల్లి లక్ష్మయ్య 2019లో జరిగిన ఎంపీటీసీ ఎన్నికల్లో ముప్పనపల్లి ఎస్సీకి కేటాయించగా బీఆర్‌ఎస్ పార్టీ నుంచి భార్య సుగుణను పోటీ చేయించి ఓటమి పాలయ్యారు. ఇప్పుడు జరుగుతున్న ఎన్నికల్లో సర్పంచ్ స్థానం ఎస్సీకి రిజర్వు కావడంతో గూడెం వాసులు లక్ష్మయ్యను ఏకగ్రీవంగా ఎన్నిక చేసి ఒక్కటే నామినేషన్ వేయించారు. ఈ విషయం ఎన్నికల అధికారులు వెల్లడించాల్సి ఉంది. ఇక పోతే ఏటూరు గ్రామ సర్పంచ్ ఎస్టీ మహిళకు రిజర్వు కాగా ఏటూరు జీపీలోని సింగారం గ్రామానికి చెందిన బీవోఏ రమాదేవి బీఆర్‌ఎస్ బలపరిచిన అభ్యర్థిగా బరిలో నిలవనున్నారు. ఐలాపూర్ సర్పంచ్ స్థానం ఎస్టీ జనరల్‌కు కేటాయించగా వీవోఏగా పనిచేస్తున్న పీరీల సురేష్ ఎన్నికల బరిలో నిలిచేందుకు నామినేషన్లు దాఖలు చేశారు. ఐలాపూర్, ఏటూరు జీపీల్లో సురేష్, రమాదేవితో పాటు చాలానే నామినేషన్లు పడ్డాయి. మండలంలోని మహిళా సంఘాల్లో(సెర్ప్) పనిచేస్తున్న ముగ్గురు వీవోఏలు ఉద్యోగాలకు రాజీనామా చేసి ఎన్నికల బరిలో నిలవడంతో సర్వత్రా చర్చ జరుగుతోంది.

పరిమితిని మించి ఖర్చు చేయొద్దు


వివరాలు వెల్లడిస్తున్న కలెక్టర్ రాహుల్‌శర్మ

భూపాలపల్లిటౌన్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల ఖర్చు నిబంధనలను మించొద్దని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. ఈ మేరకు నియమ నిబంధనలను వెల్లడించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం 5వేల మందికి పైగా జనాభా ఉన్న గ్రామ పంచాయతీలు, అలాగే 5వేల కంటే తక్కువ జనాభా ఉన్న గ్రామ పంచాయతీలకు పోటీ చేయు సర్పంచ్ అభ్యర్థులు రూ.2.50 లక్షలు మాత్రమే ఖర్చు చేయాలని, అదే 5వేల కంటే తక్కువ జనాభా ఉంటే రూ.1.50 లక్షలు ఖర్చు పెట్టాలని సూచించారు. అలాగే ఉప సర్పంచ్ అభ్యర్థులు 5వేలకు పైగా జనాభా ఉంటే రూ.50వేలు, అంతకన్నా తక్కువ ఉంటే.. రూ.30 వేలు ఖర్చు చేయాల్సి ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు తప్పనిసరిగా ఖర్చుల వివరాలను పొందుపరుస్తూ ప్రత్యేక పుస్తకాలను సక్రమంగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఖర్చుల పరిశీలన, సంబంధిత పత్రాల సమర్పణపై రిటర్నింగ్ అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

దరఖాస్తులు సమర్పించాలి

పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తులు సమర్పించాలని కలెక్టర్ రాహుల్‌శర్మ తెలిపారు. మొదటి విడత ఎన్నికల్లో విధులు నిర్వహించేందుకు కేటాయించిన సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవడం కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ దరఖాస్తులను ఆయా మండలాల ఎంపీడీవో కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. ఇందుకు ఈనెల 6 నుంచి 8వ తేదీ వరకు అవకాశం ఉంటుందని తెలిపారు.

ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాల ఏర్పాటు

ములుగు కలెక్టరేట్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ములుగు జిల్లాలోని ఎంపీడీవో కార్యాలయాల వద్ద పంచాయతీ ఎన్నికల ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ టీఎస్.దివాకర శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తున్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికలు ముగిసేవరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని అన్నారు. ఎన్నికల విధులు నిర్వర్తించే ఓటర్లకు, అత్యవసర సేవలలో పనిచేసే ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని, దీనికోసం పోస్టల్ ఓటింగ్ కేంద్రం సంబంధిత మండలాల ఎంపీడీవో కార్యాలయాల వద్ద ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మొదటి విడత పంచాయతీ ఎన్నికలు జరిగే తాడ్వాయి, ఏటూరునాగారం, గోవిందరావుపేట మండలాల్లో డిసెంబరు 7న, రెండో విడత ఎన్నికలు జరిగే జేడీ మల్లంపల్లి, ములుగు, వెంకటాపూర్ మండలాల్లో డిసెంబరు 12న, మూడవ విడత ఎన్నికలు జరిగే వెంకటాపురం, వాజేడు, కన్నాయిగూడెం మండలాల్లో డిసెంబరు 15న సంబంధిత మండల ఎంపీడీవో కార్యాలయాల వద్ద ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించేందుకు అవసరమైన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేసినట్లు కలెక్టర్ వివరించారు.

ఇద్దరి మృతికి కారణమైన వ్యక్తికి రెండేళ్ల జైలు

వరంగల్ లీగల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో కారు నడిపి భార్యాభర్తల మృతికి కారణమైన వ్యక్తికి రెండేళ్ల జైలు శిక్ష, రూ.7వేల జరిమానా విధిస్తూ వరంగల్ జిల్లా మొదటి అదనపు జిల్లా సెషన్స్ జడ్జి జి.ప్రేమలత శుక్రవారం తీర్పు చెప్పారు. 2017 ఫిబ్రవరి 27న వరంగల్ జిల్లా పైడిపల్లి గ్రామానికి చెందిన కోట అజయ్ మద్యం సేవించి నిర్లక్ష్యంగా కారు నడిపి బైక్‌పై వెళ్తున్న కొత్తగూడ మండలం ఓటాయి గ్రామానికి చెందిన భార్యాభర్తలు చిలుకమారి శ్యాంసుందర్, సరితను పాకాల వాగు దాటుతుండగా ఢీకొట్టాడు. దీంతో తీవ్రగాయాలైన ఇద్దరిని ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించారు. ఈ ఘటనపై ఖానాపురం పోలీసులు కేసు నమోదు చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. కేసు విచారణలో నేరం రుజువైనందున నిందితుడికి రెండేళ్ల జైలు శిక్ష, జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెలువరించారు. కోర్టు పీసీ ఎన్.మహేష్ సాక్షులను ప్రవేశపెట్టగా దర్యాప్తు అధికారులుగా అప్పటి ఎస్సై గురుస్వామి, సీఐ బోనాల కిషన్ వ్యవహరించారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ భూక్య వెంకట్రాం కేసు వాదించారు.

వరంగల్ మార్కెట్ ధరలు

(రూ. వేలల్లో)

పంట	క్వింటా గరిష్ఠం	క్వింటా కనిష్ఠం
పత్తి	7150	6300
మక్కలు	1920	1521
కందులు	5852	4854
పెసళ్లు	3852	3569
పల్లికాయ (సూక)	5700	4860
పల్లికాయ (పచ్చిది)	----	----
పసుపు (కాడి)	----	----
పసుపు (గోల)	----	----
తేజ మిర్చి	----	----
తేజ మిర్చి ఏసీ	14400	9500
వండర్‌హాట్	----	----
వండర్‌హాట్ ఏసీ	19300	12000
యూఎస్341ఏసీ	16000	9000
దీపిక	----	----
సింగిల్‌పట్టి ఏసీ	----	----
తాలు మిర్చి	6000	4000

- వరంగల్ వ్యవసాయం



సభా వేదికపై సీఎంకు నాగలి బహూకరిస్తున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



బహిరంగ సభలో మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి

హోరెత్తిన సీఎం సభ

ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ నేతలు

- భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు, జనం
- గంటన్నర పాటు ట్రాఫిక్ జామ్
- బీజేపీ నాయకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

నర్సంపేట టౌన్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నర్సంపేట పర్యటనతో కార్యకర్తల్లో జోష్ వచ్చింది. సభకు భారీ ఎత్తున జనం తరలివచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నంత సేపు సభలో జనం కేకలు మిన్నంటాయి. చాకలి ఐలమ్మ, కాకతీయులు, దొడ్డి కొమురయ్య, రుద్రమదేవి లాంటి పోరాట వీరులను సీఎం గుర్తుచేస్తూ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపారు. సభకు నర్సంపేట నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున జనం రావడంతో సభా ప్రాంగణం కిక్కిరిసిపోయింది.

ఘన స్వాగతం

సీఎం రేవంత్‌రెడ్డికి శుక్రవారం నర్సంపేటలో కాంగ్రెస్ నేతలు ఘన స్వాగతం పలికారు. హెలికాప్టర్ దిగగానే ముందుగా మంత్రులు సీతక్క, కొండా సురేఖ, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పుష్పగుచ్ఛాలు అందజేశారు. అనంతరం జిల్లా అధికార యంత్రాంగం స్వాగతం పలికింది. హెలికాప్టర్‌లో సీఎంతో పాటు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీఎం ముఖ్య సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి వచ్చారు.

భారీ బందోబస్తు..

సీఎం పర్యటన సందర్భంగా వరంగల్ సీపీ సన్‌ప్రీత్ సింగ్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పాకాల రోడ్డులోని మెడికల్ కళాశాల ఎదురు నుంచి వరంగల్ రోడ్డు గిర్నిబావి వరకు , అదేవిధంగా మహబూబాబాద్ రోడ్డుకు ఖానాపూర్ మండలం బుధరావుపేట వరకు పోలీసులు అడుగుడుగునా పహారా కాశారు. మల్లంపల్లి రూట్‌లో నర్సంపేట రహదారి నుంచి నల్లబెల్లి వరకు బందోబస్తు నిర్వహించారు. అరగంటకో సారి పెట్రోలింగ్ నిర్వహించారు.

బీజేపీ కార్యకర్తల ఆందోళన

సీఎం రేవంత్‌రెడ్డి హిందువుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు క్షమాపణలు చెప్పిన తర్వాతే నర్సంపేటకు రావాలని బీజేపీ నాయకులు ఆం దోళన చేపట్టారు. సీఎం రాక ముందు నర్సంపేట ప్రధాన రహదారిపై బైఠాయించారు. దీంతో సీఎం సభకు వెళ్లే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకుల వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు ప్లకార్డులు చేతపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసులు సంఘటనా స్థలానికి వచ్చి ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు, బీజేపీ నాయకుల మధ్య తోపులాట జరిగింది. అనంతరం బీజేపీ నాయకులను పోలీస్‌స్టేషన్‌కు తరలించి సొంత పూచికత్తుపై విడుదల చేశారు.

గంటన్నర పాటు ట్రాఫిక్ జామ్

నర్సంపేటలోని పాకాల రోడ్డు నుంచి అంబేద్కర్ సెంటర్, వరంగల్ రోడ్డు వరకు సుమారు గంటన్నర పాటు ట్రాఫిక్ జామ్ అయింది. ఎటు చూసినా ప్రజలు, నాయకులు, కార్యకర్తల వాహనాలు రద్దీ ఉండడంతో పోలీసులు కష్టపడి ట్రాఫిక్‌ను నియంత్రణలోకి తెచ్చారు. మహబూబాబాద్ వెళ్లే వాహనాలను మార్కెట్ బైపాస్ నుంచి ఖానాపురం రోడ్డు వరకు మళ్లించారు. భారీ ఎత్తున జనం తరలిరావడంతో వాహదారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. సభలో మహిళలకు తాగునీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడ్డారు.



సీఎంకు స్వాగతం పలుకుతున్న అర్చకులు



ఎమ్మెల్యే దొంతి కుర్చీని తనవైపు లాక్కుంటున్న సీఎం

పర్యటన ఇలా సాగింది..

- సీఎం రేవంత్‌రెడ్డి 3.30 గంటలకు నర్సంపేట మెడికల్ సమీపంలో హెలికాప్టర్‌లో దిగారు.
- ప్రత్యేక కాన్వాయ్‌లో 3.40 గంటలకు సభా స్థలి వద్దకు చేరుకున్నారు.
- 3.45 గంటలకు సభావేదిక పక్కన వర్చువల్‌గా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.
- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి 3.50 గంటలకు శాలువా కప్పి ముఖ్యమంత్రిని సభా స్థలికి ఆహ్వానించారు.
- సభ నుంచి 5.03 గంటలకు సీఎం హెలిప్యాడ్ వద్దకు బయలుదేరాడు.
- 5.12 గంటలకు హెలికాప్టర్‌లో హైదరాబాద్‌కి తిరుగు పయనమయ్యారు.



రిమోట్ ద్వారా శిలాఫలకాలను ఆవిష్కరిస్తున్న సీఎం

మాది చేతల ప్రభుత్వం

- విడతలవారీగా సంక్షేమ పథకాల అమలు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



ఎమ్మెల్యే దొంతి, ఎంపీ బలరాంతో కలిసి సీఎం అభివాదం

నర్సంపేట, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : గత పదేళ్ల రాష్ట్రాన్ని పాలించిన ప్రభుత్వం మాదిరిగా త తమది మాటల ప్రభుత్వం కాదని.. చేతల ప్రభుత్వమని గృహ నిర్మాణ శాఖ, సమాచార శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నర్సంపేట పట్టణం వైద్య కళాశాల సమీపంలో నర్సంపేట ఎమ్మె ల్యే దొంతి మాధవరెడ్డి అధ్యక్షతన సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి పాల్గొన్న సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆర్థిక పరిస్థితులు సహకరించకున్నా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అంచలంచెలుగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. పేదలకు అండదండగా ఉంటూ వారి సంక్షేమం కోసం, రాష్ట్రాభివృద్ధి కోసం సీఎం రేవంత్‌రెడ్డి పాటుపడుతున్నారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ దేశాలతో పోటీపడేలా సీ ఎం కృషి చేస్తున్నారన్నారు.అభివృద్ధి మాటున సొమ్మును కొల్లగొట్టి మధ్యలో ఆగిన అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా తమ ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తుందన్నారు. అర్హులకు రేషన్‌కార్డులు, 200యూనిట్ల వరకు ఉచి త విద్యుత్, సన్నం బియ్యం, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు అందించామన్నారు. గత ప్రభుత్వం ఇళ్లు ఇస్తే కమీషన్లు రావని కాళేశ్వరం కట్టారని మంత్రి పొంగులేటి అన్నారు. పేదలు ఆత్మగౌరవంతో ఉండాలని ప్రతి నియోజకవర్గానికి 3,500ఇళ్ల చొప్పున రాష్ట్రం లో నాలుగు లక్షల ఇళ్లు మంజూరు చేశామన్నారు. విడతల వారీగా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. నర్సంపేట సభకు లక్ష మంది వచ్చి సీఎం రేవంత్‌రెడ్డికిస్వాగతం పలకడం అభినందనీయమన్నారు. ఏ ఎన్నికలు జరిగినా ప్రజా ప్రభుత్వాన్ని మహిళలు, ప్రజలు దీవించాలని మంత్రి శ్రీనివాస్‌రెడ్డి కోరారు.

మరో 15ఏళ్లపాటు ఆయనే సీఎం: ఎంపీ బలరాం నాయక్

పదేళ్ల పాటు బీఆర్‌ఎస్ దుర్మార్గపు పాలన సాగిందని, భద్రాచలం రాములోరు.. యదగిరి నర్సింహస్వామి కృప వల్ల రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని ఎంపీ బలరాం నాయక్ అన్నారు. మరో 15ఏళ్లపాటు సీఎం రేవంత్‌రెడ్డి పాలన కొనసాగిస్తారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ప్రజల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు.

నర్సంపేట అభివృద్ధికి నిధులివ్వండి: ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధికి, సంక్షేమ కార్యక్రమాలకు అవసరమైన నిధులను మంజూరు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డిని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సభా వేదికపై నుంచి కోరారు. బొటానికల్ సెంటర్, పాకాల పర్యాటక కేంద్రం ఏర్పాటు తదితర అభివృద్ధి పనుల కోసం రూ.1000కోట్లతో కూడిన ప్రాజెక్టు రిపోర్టును పరిశీలించి నిధులు అందించాలని దొంతి కోరారు. ఇందుకు సీఎం స్పందిస్తూ దొంతి బలంగా ఉంటే తాను బలంగా ఉంటానని తన ప్రసంగంలో పేర్కొన్నారు.





నర్సంపేటలో శుక్రవారం ప్రజాపాలన విజయోత్సవ సభకు హాజరైన వైద్య విద్యార్థులు, పార్టీ శ్రేణులు, జనం

నిబంధనలు ఉల్లంఘిస్తే కొరడా

- బీఎన్‌ఎస్‌తో పాటు పంచాయతీరాజ్ చట్టంలో 'కోడ్' సెక్షన్లు
- జరిమానా, జైలు శిక్షలతో కఠినంగా చట్టాలు

కేసముద్రం, డిసెంబరు 5, (ఆంధ్రజ్యోతి) : ఎన్నికల నియామవళిని ఉల్లంఘిస్తే చర్యలు తీసుకునేందుకు భారత న్యాయ సంహిత (బీఎన్‌ఎస్)తో పాటు తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం-2018లో సెక్షన్లను రూపొందించారు. బీఎన్‌ఎస్‌లో 169 నుంచి 177 వరకు సెక్షన్లు ఉండగా పంచాయతీరాజ్ చట్టంలో 212 నుంచి 219 సెక్షన్లు పొందుపర్చారు. బీఎన్‌ఎస్ 163 (సీఆర్‌పీసీ 144) చట్టాన్ని ఎన్నికలు నిర్వహించే ప్రాంతాల్లో ప్రభుత్వం అమలు చేస్తుంది. ఇందులో భాగంగా నలుగురికన్నా ఎక్కువ మంది ఒకేచోట గుమికూడి ఉండవద్దు. అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు, ప్రచారం నిర్వహించడం, ఆయుధాలతో తిరగడంపై నిషేధం అములులో ఉంటుంది. బీఎన్‌ఎస్ 169 అభ్యర్థి, ఓటు హక్కు పదాలను నిర్వచిస్తుంది. 170 సెక్షన్ ప్రకారం ఎవరైనా ఓటరు, అభ్యర్థి డబ్బులు, బహుమతి, ఇతర వస్తువులను ఓటుహక్కు వాడుకునేందుకు ఇవ్వడం, తీసుకోవడం ప్రలోభపెట్టడాన్ని నేరంగా పరిగణిస్తారు.

171 సెక్షన్‌ను ఓటరును, అభ్యర్థిని మతపరంగా అనేక రకాలుగా బెదిరిస్తూ ఒత్తిడి తీసుకువస్తే చర్యలు తీసుకుంటారు. 172 ప్రకారం ఒక వ్యక్తికి బదులుగా మరొకరు ఓటు వేయడం, చనిపోయిన వ్యక్తి పేరిట ఓటువేసి మోసం చేయడాన్ని నేరంగా నమోదు చేస్తారు. 173 ద్వారా లంచం ఇచ్చిన వ్యక్తికి ఒక సంవత్సరం జైలు లేదా జరిమానాని విధించడాన్ని సూచిస్తుంది. 174 ప్రకారం 171, 172 సెక్షన్ల నేరాలు చేసిన వారికి ఒక సంవత్సరం జైలు లేదా జరిమానా లేక రెండు విధించే అవకాశం ఉంది. 175లో అభ్యర్థి వ్యక్తిత్వంపై ఫలితాన్ని ప్రభావితం చేయాలనే ఉద్దేశంతో తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తే చర్యలు తీసుకునే అవకాశం ఉంది. 176 సెక్షన్ ప్రకారం అభ్యర్థి అనుమతి లేకుండా బహిరంగ సభ, హోర్డింగుల ద్వారా ప్రచారం, ప్రకటనలు, ఖర్చు చేయడాన్ని నేరంగా పరిగణిస్తారు. 177లో ఎన్నికల ఖర్చులకు సంబంధించిన వివరాలు సరిగా ఇవ్వకపోతే కేసు నమోదు చేసి రూ.5వేల జరిమానా విధిస్తారు.



పంచాయతీరాజ్ చట్టంలోను ఎన్నికల సెక్షన్లు..

బీఎన్‌ఎస్‌తో పాటు తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం-2018లోను ఎన్నికల నియామవళి ఉల్లంఘనకు చర్యలు తీసుకునేందుకు 212 నుంచి 219 వరకు సెక్షన్లు ఏర్పాటు చేశారు. సెక్షన్ 212 ప్రకారం ఎన్నికల్లో చట్ట విరుద్ధంగా వాహనాలు అద్దెకు తీసుకోవడం, సెక్షన్ 213 ఎన్నికల సందర్భంగా వర్గాల మధ్య వైషమ్యాలు పెంచే విధంగా ప్రోత్సహించడాన్ని నేరంగా పరిగణిస్తారు. 214 సెక్షన్ ప్రకారం పోలింగ్ తేదీకి ముందు సభలు, ప్రదర్శనలు, ర్యాలీలు, సమావేశాలను నిర్వహించడం, 215 సెక్షన్ ఎన్నికల ప్రచారంలో అల్లరి సృష్టించడం, 216లో అనుమతి లేకుండా కరపత్రాలు, పోస్టర్లు, తదితర ముద్రణలు, 217 సెక్షన్ ప్రకారం ఓటింగ్, కౌంటింగ్, లెక్కల గోప్యతను అధికారులు, సిబ్బంది కాపాడడంలో విఫలమైతే శిక్షార్హులవుతారు. 218 సెక్షన్ ఎన్నికల అధికారులు, సిబ్బంది అభ్యర్థుల తరపున పనిచేయడం, ఓటింగ్‌ను ప్రభావితం చేస్తే చర్యలు తీసుకునేందుకు ఏర్పాటు చేశారు. 219 ప్రకారం పోలింగ్ స్టేషన్లలో, సమీపంలో వందమీటర్ల వరకు ఎన్నికల ప్రచారం నిర్వహించడం నేరంగా పరిగణిస్తారు. ఈ సెక్షన్లకు ఆయా నేరాలకు జరిమానాలు, మూడునెలల నుంచి మూడు సంవత్సరాల జైలు శిక్షలు విధించే అవకాశం ఉంది.

ఎక్కువ చోట్ల పోటీ చేయడం చెల్లదు

ఎన్నికల సంఘం అధికారులు

వరంగల్ కలెక్టరేట్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఒకటి కంటే ఎక్కువ స్థానాలకు నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులకు ఎన్నికల సంఘం అధికారులు ముఖ్య సూచనలు చేస్తున్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థి రెండు చోట్ల పోటీ చేసే అవకాశం ఉంటుంది. కాని పంచాయతీ ఎన్నికల్లో ఈ నిబంధనలు వర్తించవు. ఇది తెలియక కొంతమంది రెండు వార్డులకు, లేదా సర్పంచ్ -వార్డు సభ్యుడిగా రెండింటికీ నామినేషన్లు వేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు, పంచాయతీ ఎన్నికలకు, పార్లమెంట్ లేదా శాసనసభ ఎన్నికలకు మధ్య స్పష్టమైన చట్టపరమైన తేడా ఉంది. ఈ తేడాను గమనించకపోవడం వల్ల అనేక మంది అభ్యర్థులు తీవ్రంగా నష్టపోయిన సంఘటనలు ఉన్నట్లు అధికారులు గుర్తు చేస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొంతమంది అభ్యర్థులు రెండు వార్డులకు లేదా ఒక వార్డుకు, సర్పంచ్ పదవికి ఏకకాలంలో నామినేషన్లు సమర్పించినట్లు ఎన్నికల అధికారుల దృష్టికి వచ్చింది. ఇటువంటి సందర్భంలో నామినేషన్ల ఉపసంహరణకు కేటాయించిన చివరి రోజున అభ్యర్థి తాను పోటీ చేయాలనుకున్న ఒక స్థానాన్ని తప్ప మిగతా వాటిని ఉపసంహరించుకోవాలి. లేదంటే వారి అభ్యర్థిత్వం అన్ని స్థానాల్లోనూ రద్దవుతుంది. దీనివల్ల మొదటికే మోసం వస్తుంది. చివరికి ఏ స్థానంలోనూ పోటీ చేసేందుకు అవకాశం ఉండదు. అందువల్ల నామినేషన్ వేసిన అభ్యర్థులు తమ పత్రాల పరిశీలన పూర్తయ్యాక తాము ఒక్క స్థానంలో మాత్రమే పోటీలో ఉన్నామని నిర్ధారించుకోవాలని ఎన్నికల అధికారులు సూచిస్తున్నారు.



మంత్రి కొండా సురేఖకు ఆహ్వాన పత్రం అందిస్తున్న పెరిక సంఘం ప్రతినిధులు

'పెరిక' సమావేశానికి రండి..

మంత్రి కొండా సురేఖను ఆహ్వానించిన సంఘం ప్రతినిధులు

వరంగల్ సిటీ, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఈనెల 7న వరంగల్ ఎంకెనాయకుడు కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించే పెరిక కుల వరంగల్ జిల్లా సర్వసభ్య సమావేశానికి హాజరు కావాలని రాష్ట్ర అటవీ, దేవాదాయ, పర్యావరణశాఖ మంత్రి కొండా సురేఖను సంఘం ప్రతినిధులు ఆహ్వానించారు. ఈ మేరకు శుక్రవారం ఆమె నివాసంలో కలిసి ఆహ్వాన పత్రం అందించారు. అదే రోజు పెరికకుల వెబ్‌సైట్‌ను ప్రారంభించాలని కోరారు. ఈ సమావేశానికి పెరిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గటిక విజయ్‌కుమార్, గౌరవ అధ్యక్షుడు ముద్దా లింగయ్య, ముఖ్య సలహాదారు, మాజీ ఎమ్మెల్యే శ్రీరాం భద్రయ్య తదితరులు హాజరవుతారని, ఈ సందర్భంగా జిల్లా కమిటీని ఎన్నుకుంటామని మంత్రికి వివరించారు. మంత్రిని కలిసినవారిలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కీత విజయ్‌కుమార్, నాయకులు బరుపాటి సంపత్‌కుమార్, అల్లం రాజేష్‌వర్మ, వనపర్తి శ్రీనివాస్, బెడిద వీరన్న, ఏసిరెడ్డి ప్రభాకర్, అంకతి అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లందలో యువ రైతు ఆత్మహత్య

అప్పుల బాధతో మనస్తాపం



రాకేష్ (ఫైల్)

వర్ధన్నపేట రూరల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): పదెకరాలు కౌలుకు తీసుకుని వరి పంట వేస్తే అకాల వర్షానికి చేతికందక మనస్తాపం చెంది ఓ యువరైతు ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల కథనం ప్రకారం.. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన మైదం రాములు-రమ దంపతుల కుమారుడు మైదం రాకేష్(28) అవివాహితుడు. ఇంటివద్దే ఉంటూ తమకున్న 2 ఎకరాలతో పాటు పక్కనే ఉన్న 10 ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నాడు. అప్పు చేసి రూ.లక్షల్లో పెట్టుబడి పెట్టి వరి పంట వేశాడు. పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షంతో నేలకొరిగింది. దీంతో తీవ్ర మనస్తాపం చెంది ఈ నెల 4న పురుగుల మందు తాగి ఇల్లంద శివారులో అపస్మారక స్థితిలో పడిపోయాడు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు వెంటనే వరంగల్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం రాకేష్ మృతిచెందాడు. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. బాధిత కుటుంబాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ పరామర్శించారు.

(5వ పేజీ తరువాయి)

రాష్ట్రంలో రెండేళ్ళ ప్రజాపాలన పూర్తి చేసుకున్నామన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ పదేళ్ల పాలనలో డబ్బులు సంపాదించుకున్నారే తప్ప ప్రజల జీవన ప్రమాణాలు మారలేదన్నారు. రాష్ట్రంలో కోటి 56 లక్షల మె ట్రిక్ టన్నుల వరి సాగు చేసి పంజాబ్, హర్యానా రాష్ట్రాలను అధిగమించామన్నారు. ఇందిరమ్మ ప్రజాపాలనలో చివరి గింజ వరకు ధాన్యాన్ని మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ అందించి కొనుగోలు చేస్తామన్నారు.

రైతు భరోసా కింద కోటి 50లక్షల మందికి రూ.9వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. రూ.2లక్షలచొప్పున 25 లక్షల 35 వేల మంది రైతులకు రూ.20,6014 కోట్లు రుణమాఫీ చేశామన్నారు. ఎన్నికల ముందుఇచ్చిన మాటలను నిలుపుకున్నామన్నారు.

హైదరాబాద్ తరహాలో వరంగల్ అభివృద్ధి

మహిళలను కోటీశ్వరులను చేస్తాం..

రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరుల చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మహిళలను ఆర్టీసీ బస్సుల యజమానులను చేస్తున్నామని, వారికే పెట్రోల్ బంకుల నిర్వాహణ, సౌర విద్యుత్ ఏర్పాటు బాధ్యలను అప్పగిస్తున్నామని అన్నారు. 65 లక్షల మంది ఆడబిడ్డలకు చీరలను అందించామని, త్వరలో మరో 25 లక్షల చీరలను అందిస్తామని అన్నారు. చీఫ్ సెక్రటరీ, జిల్లా కలెక్టర్‌లకు ఆడపడుచులకు చీరలందించే బాధ్యతలను అప్పగిస్తున్నామన్నారు. రాష్ట్రంలో కోటి 10లక్షల మందికి రేషకార్డులు అందించి సన్న బియ్యం అందిస్తున్నామన్నారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని నియోజకవర్గానికి 3వేల 500 చొప్పున ఇళ్లు మంజూరి చేశామన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కోరిక మేరకు నర్సంపేటకు మరో 3వేల నుంచి 3500 ఇళ్లు మంజూరి చేస్తామని, ఈ బాధ్యతను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్కను అప్పగిస్తున్నానని సీఎం అన్నారు.

చదువు తలరాతను మారుస్తుంది..

చదువు విద్యార్థుల తలరాతలను మారుస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. దళిత, గిరిజన మైనారిటీ, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు చదువుకుంటే ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్ తదితర ఉద్యోగాలతో జీవితంలో స్థిరపడతారని అన్నారు. 61వేల 379 ఉద్యోగాలను భర్తీ చేశామని, మరో 40వేల ఉద్యోగాల భర్తీకి ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు. సీఎం సభలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీ బలరాంనాయక్, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, మంత్రులు కొండా సురేఖ, సీతక్క, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ, నాగరాజు, మురళీనాయక్, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య తదితర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్

హనుమకొండ కలెక్టరేట్, డిసెంబరు5(ఆంధ్రజ్యోతి): వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని జిల్లా వేర్‌హౌస్ గోదాములలో భద్రపరిచిన ఎలాక్ట్రానిక్ ఓటింగ్ మిషిన్ల (ఈవీఎం)లను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డితో కలిసి శుక్రవారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మూణ్ణెళ్లకోసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని జిల్లాకు సంబంధించి స్ట్రాంగ్ రూంలను భద్రపరిచిన ఈవీఎంలను పరిశీలించారు. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్‌రూం గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల పర్యవేక్షణ గురించి వివరాలను ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.



ఈవీంలను పరిశీలిస్తున్న కలెక్టర్ స్నేహ శబరీష్



శివనగర్‌లో దుప్పట్లను పంపిణీ చేస్తున్న స్థానికులు

దివ్యాంగులకు దుప్పట్ల పంపిణీ

ఖిలావరంగల్, డిసెంబరు5 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం శివనగర్‌లో దివ్యాంగులు, వృద్ధులకు స్థానిక నాయకుడు మెరుగు అశోక్ దుప్పట్లను పంపిణీ చేశారు. ముందుగా కేక్ కట్ చేసి, స్వీట్లు పండ్లు అందించారు. ఈ కార్యక్రమంలో 35వ, డివిజన్ వాసులు గడ్డం రవి, కట్యాల విజయ, తోట ఈశ్వరమ్మ, గడ్డం శారద, బేర కిషన్, గడ్డం సాయి, విక్షిత్, కట్కూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నేలల సంరక్షణ అందరి బాధ్యత

హసన్‌పర్తి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : నేలల సంరక్షణ మనందరి బాధ్యత అని వరంగల్ ప్రాతీయ పరిశోధనా స్థానం డైరెక్టర్ ఆర్.ఉమా రెడ్డి అన్నారు. మండలంలోని అనంతసాగర్ ఎస్సార్ విశ్వవిద్యాలయం వ్యవసాయ కళాశాలలో ప్రపంచ నేలల దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఎస్సార్ విశ్వవిద్యాలయం వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ జి.భూపాల్‌రాజ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి డాక్టర్ ఉమా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నేలల ఆరోగ్య సంరక్షణకు, నేలల సామర్థ్యానికి పంటల అవశేషాలు ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నేలల విభాగం అధ్యాపకులు డాక్టర్ వైభవ్, డాక్టర్ రవళి, లక్ష్మీప్రసన్న, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

వేణుగోపాల్ సేవలు అభినందనీయం

న్యూశాయంపేట, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): బెస్ట్‌సిటిజన్ అవార్డు గ్రహీత, న్యూశాయంపేటకు చెందిన సమాజ సేవకుడు వేల్పుల వేణుగోపాల్ చేస్తున్న సేవలు అభినందనీయమని 31వ డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు యాదవ్ కొనియాడారు. ప్రజాసేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం న్యూశాయంపేటలో వేల్పుల వేణుగోపాల్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేణుగోపాల్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. రెడ్‌క్రాస్ సొసైటీ అధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన వారికి కార్పొరేటర్ రాజు, వేణుగోపాల్ సర్టిఫికెట్‌లను పంపిణీ చేశారు. అనంతరం సుర్జిత్‌నగర్ పేదలకు భోజనం పంపిణీ చేశారు.

కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులర్ చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీధర్‌కుమార్‌లోథ్

కేయూ క్యాంపస్ డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని 12 వర్సిటీల్లో 1365 మంది కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులర్ చేయాలని రాష్ట్ర ఆల్ వర్సిటీస్ కాంట్రాక్టు టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌కుమార్‌లోథ్ డిమాండ్ చేశారు. శుక్రవారం జరిగిన కాంట్రాక్టు అధ్యాపకుల సమావేశంలో శ్రీధర్‌లోథ్ మాట్లాడారు. ఈ నెల7న ఉస్మానియా వర్సిటీలో సీఎం రేవంత్‌రెడ్డితో జరిగే సమావేశంలో తమను రెగ్యులర్ చేస్తామని ప్రకటించాలని అన్నారు. అలాగే 7వ వేతన ఒప్పందం మేరకు బేసిక్‌పే, డీఏ, హెచ్‌ఆర్‌ఏ ఇవ్వాలని అన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ దామెర భిక్షపతి, డాక్టర్ పుల్లా రమేశ్, సతీశ్, బ్రహ్మయ్య, సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టులు

ఖిలావరంగల్, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నర్సంపేట పర్యటన సందర్భంగా ముందస్తు చర్యల్లో భాగంగా బీజేపీ నాయకులను అరెస్టు చేశారు. గురువారం రాత్రి, శుక్రవారం ఉదయం మిల్స్ కాలనీ పోలీసులు శివనగర్‌లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంటా రవి కుమార్‌ను, లేబర్‌కాలనీలో కనుకుంట్ల రంజిత్‌తో పాటు పలువురు నాయకులను పోలీస్ స్టేషన్‌కు తరలించి అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.

స్వాములూ.. యాత్రలకు బస్సుల్లోనే వెళ్లండి



అయ్యప్ప స్వాములకు కరపత్రాలను అందజేస్తున్న ఆర్టీసీ సిబ్బంది

వరంగల్ కల్చరల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): పుణ్యక్షేత్రాలకు వెళ్లే భక్తులు, అయ్యప్ప స్వాములు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించాలని సంస్థ సిబ్బంది ప్రచారం చేశారు. శుక్రవారం భద్రకాళి రోడ్డులోని అయ్యప్ప దేవాలయం, ఇతర దేవాలయాల వద్ద కరపత్రాలను పంచారు. తక్కువ ఖర్చు, సురక్షిత ప్రయాణానికి ఆర్టీసీ ప్రయాణం మేలని సూచించారు.

నగర సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలి

సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి

హనుమకొండ చౌరస్తా, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): గ్రేటర్ వరంగల్ నగరంలో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఆ సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు చేపట్టాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎం.శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారంహనుమకొండ రాంనగర్‌లోని సీపీఎం జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బొట్ల చక్రపాణి అధ్యక్షతన హనుమకొండ పట్టణ సమస్యలపై నిర్వహించిన విస్తృతస్థాయి సమావేశంలో శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 2015లో స్మార్ట్ సిటీ పేరుతో 100నగరాలను అభివృద్ధి చేస్తామని కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చి ఏళ్లు గడుస్తున్న నేటికీ ఎలాంటి అభివృద్ధి చేయలేదని ఎద్దేవా చేశారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు మున్సిపాలిటీ లకు ఇవ్వవలసిన గ్రాండ్లను సకాలంలో విడుదల చేయక పోవడమే కాకుండా విడుదలైన కొద్దిపాటి డబ్బులను పేదలు నివసించే ప్రాంతాల్లో కాకుండా ప్రధాన రహదారులు, కూడళ్లను అభివృద్ధి చేయడం ఎంత వరకు సమంజసమని అయన విమర్శించారు. మున్సిపాలిటీ పాలకవర్గం చెత్త, వాటర్, పేరుతో ప్రజలపైన భారాలు మోపుతున్నారని ఆయన మండిపడ్డారు. పేదలు నివసించే కాలనీలల్లో పట్టాలు ఇవ్వాలని, రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటుచేయడంతో పాటు హౌస్‌హోల్డర్ సమస్యను పరిష్కరించాలని శ్రీనివాస్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శి జి.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలో 35డివిజన్లలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేసి, ఆ సమస్యల పరిష్కారం కోసం ఇదే నెలలో ఉద్యమం చేయడానికి పార్టీ శ్రేణులు, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. సమస్యలతో బాధపడుతున్న ప్రజలంతా పార్టీ నాయకత్వంలో జరిగే పోరాటాల్లో భాగస్వాములు కావాలని ప్రభాకర్‌రెడ్డి కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.చుక్కయ్య, రమేష్, జిల్లా కమిటీ సభ్యులు ఉప్పలయ్య, గొడుగు వెంకట్, వాంకుడోతు వీరన్న, గుమ్మడి రాజులు, మంద సంపత్, దీప, ఎం.రమాదేవి, ఇంజపెల్లి రాజు, మల్లేశం, కారు ఉపేందర్, రవి, పుల్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌రెడ్డి

'లాటా' కార్యవర్గ సభ్యుడిగా పృథ్వీష్



నయింనగర్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): అమెరికాలోని లాస్ ఏంజెల్స్ తెలుగు అసోసియేషన్ (లాటా) కార్యవర్గ సభ్యుడిగా హనుమకొండకు చెందిన కాసుల పృథ్వీష్ ఎన్నికయ్యారు. లాటా సభ్యుల మద్దతుతో ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఆయనకు ఈ పదవి దక్కింది. ఈ సందర్భంగా ప్రుథ్వీష్ మాట్లాడుతూ..తెలుగు సమాజసేవ, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణలో తనవంతు సేవలందిచానని చెప్పారు. విదేశాల్లో తెలుగు సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు తోడుగా యువత, భవిత అభివృద్ధి దిశగా లాటా సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలను మరింత విస్తరించేందుకు తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రుథ్వీష్ విజయం పట్ల లాటా బాధ్యులు, ఓరుగల్లుకు చెందిన సుపరిచితులు అభినందనలు తెలిపారు.

ఘనంగా ఎమ్మెల్సీ జన్మదిన వేడుకలు

మట్టెవాడ, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య కేక్ కట్ చేయగా అభిమానులు పుష్పగుచ్ఛాలు, శాలువాలతో సన్మానించారు. మట్టెవాడలోని బస్వరాజు సారయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మునిసిపల్ కార్మికులకు, నిరుపేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎండి.అయూబ్, కార్పొరేటర్లు జి.నర్రేందకుమార్, బస్వరాజు శిరీష శ్రీమాన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొరివి పరమేశ్, మాజీ కార్పొరేటర్లు తత్తరి లక్ష్మణ్, దూపం సంపత్, బిల్ల శ్రీకాంత్, జన్ను రవి, దామెర సర్వేశం, గోరంట్ల రాజు, కరాటే ప్రభాకర్, రవి, శ్రీనివాస్, ఏకాంబరం, బాలరాజు, జహిర్, ఇంతియాజ్, చంద్రమౌళి, బాబు, ఆంజనేయులు, శ్రీధర్, చంద్రశేఖర్, కొమురయ్య, అజ్మత్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

జూడో క్రీడాకారిణికి ఆర్థిక సహాయం

వరంగల్ కార్పొరేషన్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మణిపూర్ రాష్ట్రంలోని ఇంఫాల్‌లో జరిగే జాతీయస్థాయి జూడో పోటీలకు ఎంపికైన వరంగల్ క్రీడాకారిణి బి.స్పందనకు కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి ఆర్థిక సహాయం అందించారు. శుక్రవారం హనుమకొండలోని తన నివాసంలో స్పందనను పిలిచి రూ. 20వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ.. ప్రతిభకు పేదరికం అడ్డుకాదని అన్నారు. జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి జిల్లా కీర్తిని చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జూడో అసోసియేషన్ అధ్యక్షుడు కైలాసం యాదవ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సంతోష్‌కుమార్, టెక్నికల్ కౌన్సిల్ కార్యదర్శి నాగరాజు, సభ్యులు సుధాకర్ పాల్గొన్నారు.



జూడో క్రీడాకారిణికి ఆర్థిక సహాయం అందిస్తున్న చైర్మన్

నలుగురిపై న్యూసెన్స్ కేసు

గీసుగొండ, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : 16వ డివిజన్ ధర్మారంలో నలుగురు వ్యక్తులపై న్యూసెన్స్ కేసు నమోదైంది. సీఐ విశ్వేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం సాయంత్రం మద్యం సేవించిన రంగు ప్రశాంత్, గట్టు అవినాష్, బండి అనిల్, రంగు చక్రి అనే నలుగురు వ్యక్తులు స్కూల్ బస్సును అడ్డుకున్నారు. రోడ్డుపై డ్రెయినేజీ పైపు పలిగి పోయిందని, దాన్ని వెంటనే మరమ్మతు చేయించాలని డిమాండ్ చేశారు. బస్సు డ్రైవర్ వల్లెం రాజు దిగి బస్సు ఆపడం వల్ల పిల్లలు ఇబ్బందులు పడుతారని చెప్పినా వినకుండా పైపు రిపేరు చేసే వరకు బస్సును పోనిచ్చేది లేదంటూ దుర్భాషలాడారు. దీంతో తను 100 డయల్‌కు చేయగా పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఎవరైనా పబ్లిక్ న్యూసెన్స్ క్రియేట్ చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

శబరిమలైకి బయలుదేరిన అయ్యప్ప స్వాములు

శంభునిపేట, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : అయ్యప్ప దీక్ష పూర్తి చేసుకున్న స్వాములు శుక్రవారం శబరిమలైకి బయలుదేరారు. శంభునిపేట కార్యసిద్ధి హనుమాన్ దేవాలయంలో గల అయ్యప్ప కుటీరం గురుస్వాముల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు శబరిమలైకి బయలుదేరారు. శుక్రవారం గురుస్వామి వంగల శ్రీనివాస్ చేతుల మీదుగా ఇరుముడులు కట్టుకుని వరంగల్ రైల్వే స్టేషన్ నుంచి రైలు ద్వారా వెళ్లారు. వారిలో గురుస్వాములు జడల రాము, కందికొండ, మోహన్, శ్రీనివాస్, భాస్కర్, జనార్దన్, రాజమౌళి, హరి, రాము శేఖర్, నాగరాజు, ప్రశాంత్ ఉన్నారు.



శబరిమలైకి బయలుదేరిన అయ్యప్ప స్వాములు

డిజిటల్ యుగానికి అనుగుణంగా భారత చట్టాలు

తెలంగాణ లా సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ విజయలక్ష్మి

కేయూ క్యాంపస్ డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): డిజిటల్ యుగానికి అనుగుణంగా నూతన భారతీయ శిక్ష స్మృతి చట్టాలు రూపొందించారని ఓయూ న్యాయశాస్త్ర విభాగం, తెలంగాణ లా సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ బి.విజయలక్ష్మి చెప్పారు. శుక్రవారం సుబేదారిలోని యూనివర్సిటీ లా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నిమ్మ సుదర్శన్ అధ్యక్షతన భారత కొత్త క్రిమినల్ చట్టాలు.. భారతీయ న్యాయ సంహిత-2023 అనే అంశంపై విస్తృత ఉపన్యాసం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా విజయలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. భారతీయ న్యాయ సంహిత ముఖ్య లక్షణాలను వివరించారు. నూతనంగా ప్రవేశపెట్టిన (ఐపీసీ)తో పోలిస్తే నూతన సెక్షన్లను క్షుణ్ణంగా పేర్కొన్నారు. నూతన చట్టాలు -నేరాలను నిర్వహించారు. కేయూలా డీన్ ప్రొఫెసర్ ఎం.శ్రీనివాస్, మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మజారాణి, మాజీ ప్రిన్సిపాల్ సుధాకర్, అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ బికిషన్, ఏఆర్ డాక్టర్‌కోలా శంకర్, అధ్యాపకులు హరిప్రసాద్, ఎడ్ల ప్రభాకర్, వేదశ్రీ, లక్ష్మణ్, స్కాలర్లు, విలద్యార్థులు పాల్గొన్నారు. సమావేశంలో విజయలక్ష్మిని శాలువ, పుష్పగుచ్ఛం అందచేసి ఘనంగా సన్మానిం చారు.



మాట్లాడుతున్న ప్రొఫెసర్ విజయలక్ష్మి, సుదర్శన్ తదితరులు



54వ డివిజన్‌లో అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే నాయిని

ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తుంది

రాంనగర్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తోందని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం 6, 54వ డివిజన్‌లలో సుమారు రూ.4.26కోట్లతో నిర్మించబోయే తాగునీటి పైపులైన్, సీసీ డ్రైన్, సీసీరోడ్ల నిర్మాణ పనులకు స్థానికులతో కలిసి ఎమ్మెల్యే నాయిని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల నాటికి ఒక్క చుక్క వర్షపునీరు లేకుండా త్వరలోనే 1000కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయబోతున్నట్లు వెల్లడించారు. అదే విధంగా కిరాయి ఇండ్లలో ఉండే కుటుంబాలు దహన సంస్కారాలకు ఇబ్బందులు పడొద్దనే ఆలోచనతో పోచమ్మకుంట స్మశానవాటికలో ప్రత్యేక గదుల నిర్మాణం కోసం శంకుస్థాపన చేశామన్నారు. ఈ కార్యక్రమంలో 54వ డివిజన్ కార్పొరేటర్ గుంటి రజిత శ్రీనువాస్, 6వ డివిజన్ కార్పొరేటర్ చెన్నం మధు, స్థానికులు కూచన రవళి, సోదా రామకృష్ణ, శనిగరం విజయ్‌కుమార్, దారబోయిన సతీష్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

రాంనగర్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా నగరంలోని శనివారం న్యూశాయంపేట సబ్‌స్టేషన్ పరిధిలోని ప్రకాశ్‌రెడ్డి పేట, గణేశ్‌నగర్ విల్లాస్ ఏరియా, జూలైవాడ ఏరియాలో ఉదయం 9 గంటల నుంచి 11గంటల వరకు విద్యుత్ సరఫరా జరగదని హనుమకొండ టౌన్ డీఈ సాంబరెడ్డి తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను హరిస్తే సహించం

- **ఏఐయూఈసీ జాతీయ ఉపాధ్యక్షుడు పుల్లా శ్రీనివాస్**

కేయూ క్యాంపస్ డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ 29 చట్టాల రద్దు చేసిందని ఆల్ ఇండియా యూనివర్సిటీ ఉద్యోగుల సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ పుల్లా శ్రీనివాస్ ధ్వజమెత్తారు. శుక్రవారం కేయూలోని సాంకేతిక ఉద్యోగుల సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో పుల్లా శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. దేశంలో కార్మిక వర్గం సాధించుకున్న 29 కార్మిక సంక్షేమ చట్టాలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు. ట్రేడ్ యూనియన్, భవిష్యత్ నిధి, కనీస వేతన చట్టం, 8గంటల పనివేళలు, మాతృత్వ సెలవు, గ్రాట్యూటీ, ఈఎస్ఐ, పింఛన్ సౌకర్యాలను రద్దు చేసిందని అన్నారు. ఉద్యోగులు యాజమాన్యాల కనుసన్నల్లో పనిచేసే విధంగా చెప్పుచేతుల్లో పెట్టుకుందని అన్నారు. కేంద్రం కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దుకు వ్యతిరేకంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కుట్సా ప్రధాన కార్యదర్శి నలుబోలు రాము, వాలే నందయ్య, మెట్టు రవి, వై.ప్రేమ్‌సాగర్, వై.బాబు తదితరులు పాల్గొన్నారు.

సిబ్బందిదే కాదు.. భక్తులది కూడా బాధ్యతే

భద్రకాళి ఆలయ పరిసరాల్లో కానరాని పరిశుభ్రత

వరంగల్ కల్చరల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): భక్తుల నిర్లక్ష్యం వల్ల చారిత్రక భద్రకాళి ఆలయంలో రోజురోజుకూ పరిశుభ్రత లోపిస్తోంది. క్యూలైన్లలో దేవాలయ ప్రాంగణంలో గాజులు, పసుపు కుంకుమ ప్యాకెట్లు, క్యారీ బ్యాగ్‌లు, పూలు ఇష్టానుసారంగా పడేస్తున్నారు. ధ్వజ స్తంభం వద్ద పసుపు కుంకుమ చల్లడం వల్ల దర్శనానికి క్యూలైన్లలో వెళ్లే భక్తులు తొక్కుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. కొందరైతే కొబ్బరి చిప్పలను ఎక్కడపడితే అక్కడ వేయడంతో భక్తుల కాళ్లకు గుచ్చుకొని ఇబ్బంది పడుతున్నారు. అంతేగాకుండా పులిహోర ప్రసాదం తిన్న తర్వాత కవర్లను అక్కడే వెదిలివెళ్తున్నారు. దీంతో ఆలయ ప్రాంగణంలో పరిశుభ్రత లోపిస్తోంది. అయితే అధికారలు మరిన్ని డస్ట్‌బిన్‌లను ఏర్పాటు చేయాలని, స్వీపర్లు నిత్యం అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు శుభ్రం చేసేవిధంగా చూడాలని భక్తులు కోరుతున్నారు.



క్యూ లైన్లలో పూలు, కవర్లు, పసుపు కుంకుమలు

వర్ధన్నపేట మండలంలో ద్విముఖ పోరు

- **నువ్వా.. నేనా అన్నట్లుగా కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు**
- **ఐదు స్థానాలకే పరిమితమైన బీజేపీ**
- **ఉప్పరపెల్లిలో అత్యధికంగా 12 మంది పోటీ**

వర్ధన్నపేట రూరల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): వర్ధన్నపేట మండలంలో ద్విముఖ పోరు కొనసాగుతోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు బలపర్చిన అభ్యర్థులు నువ్వా నేనా అన్నట్లుగా ప్రచారం సాగిస్తున్నారు. 18 గ్రామాలకు గాను 2 గ్రామాలు ఏకగ్రీవంగా కాగా, 16 గ్రామాలు పోటీలో ఉన్నాయి. అన్ని చోట్ల కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు పోటీలో ఉండగా, బీజేపీ కేవలం ఐదు స్థానాలకే పరిమితమైంది. ఈనెల 11న పోలింగ్ ఉన్నందున ఉదయం నుంచి సాయంత్రం వరకు అభ్యర్థులు ఓటర్లను చుట్టేస్తున్నారు.

ఉప్పరపెల్లిలో అత్యధికంగా 12 మంది పోటీ..

ఎన్నికలు జరిగే 16 గ్రామాల్లో అన్నిటికంటే ఉప్పరపల్లి గ్రామంలో అత్యధికంగా 12 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. అందులో స్వతంత్ర అభ్యర్థులే 10 మంది ఉండడం విశేషం. అందులోనూ సీనపెల్లి అనే ఇంటి పేరు గల వారే తొమ్మిది మంది పోటీ చేస్తుండడంతో ఓటర్లు తికమకపడుతున్నారు. ఇక చిన్న గ్రామాలైన బండౌతపురం గ్రామంలో 8 మంది, అంబేడ్కర్ నగర్‌లో ఏడుగురు పోటీలో ఉన్నారు. మేజర్ గ్రామాలైన ఇల్లంద, దమ్మన్నపేటలో ఐదారుగురు బరిలో ఉండగా, నల్లబెల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇద్దరు అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. వారికి పోటీగా బీజేపీ, బీఆర్ఎస్, ఎమ్మార్పీఎస్ మద్దతుతో ఒక్కరినే నిలబెట్టారు. మిగతా గ్రామాల్లో ఇద్దరు ముగ్గురు సర్పంచ్ అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

హోరెత్తుతున్న ప్రచారం..

మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రచారాలు హోరెత్తిస్తున్నారు. అభ్యర్థులకు ఎన్నికల సంఘం కేటాయించిన గుర్తులను చేతిలో పట్టుకుని కరపత్రాలు పంచుతూ ఇంటింటికీ తిరుగుతున్నారు. ఇప్పటికే వర్ధన్నపేట మండలంలోని అన్ని గ్రామాల్లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రచారం చేశారు. బీజేపీ మాజీ ఎమ్మెల్యేలు కొండేటి శ్రీధర్, వన్నాల శ్రీరాములు, టి.రాజేశ్వర్‌రావు సైతం ప్రచారం చేయగా, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కాంగ్రెస్ పార్టీ తరపున ప్రచారానికి సిద్ధమవుతున్నారు.

పేదల ఇళ్లు కూల్చడం దుర్మార్గం : ఎంసీపీఐయూ

శంభునిపేట, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ముందస్తు సమాచారం ఇవ్వకుండా 42వ డివిజన్ లెనిన్ నగర్‌లోని పేదల ఇళ్లను కూల్చివేసిన జీడబ్ల్యూఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎంసీపీఐయూ నగర కార్యదర్శి మాలోతు సాగర్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన లెనిన్‌నగర్‌లో మాట్లాడుతూ.. పేదల ఇళ్ళు రోడ్ల పై ఉన్నాయన్న నెపంతో కనీస సమాచరం ఇవ్వకుండా జేసీపీలతో కూల్చివేయడం దుర్మార్గమన్నారు. వారికి ప్రభుత్వ భూముల్లో అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన పెద్దల ఇళ్ళు కనిపించకపోవటం విడ్డూరంగా ఉందన్నారు. బతుకుదెరువు కొరకు పేదలు టీకొట్టు, టిఫిన్ సెంటర్‌లు పెట్టుకొని బతుకుతున్న పేదలపైనే ప్రతాపం చూపించటం హేయమైన చర్య అన్నారు. ఈ చర్యలకు పాల్పడిన అధికారులపై బల్దియా కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. నష్టపోయిన పేదలకు పరిహారం అందించాలని ఉన్నతాధకారులను కోరారు.



రంగశాయిపేట లెనిన్‌నగర్‌లో కూల్చిన షెడ్డు

ఆంధ్రజ్యోతి సదా మీ సేవలో...
దమ్మున్న వార్తలతో అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా !
పత్రికా పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా మాకు ఫోన్ చేసి చెప్పవచ్చును. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా వుంటారు.
సంప్రదించగలరు : వరంగల్
Warangal ACO - 9985410955,
Wardhannapet SR - 9030847926
Warangal -2 SR- 9701312297,
Narsampet SR -9703493220, ACM - 9985411664

మహిళల కోసం రెండు ప్రైవేటు బిల్లులు

- లోక్‌సభలో ప్రవేశపెట్టిన ఎంపీ కడియం కావ్య
- తెలంగాణ నుంచి మూడు దశాబ్దాల కాలంలో మొదటి సారి
- మూజువాణి ఓటుతో బిల్లుల ఆమోదం

6



అడ్డంగా బుక్కైన అదనపు కలెక్టర్



ఏసీబీకి పట్టుబడిన హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్లు గౌస్, మనోజ్

- రూ.60వేల లంచం తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ
- ప్రైవేట్ పాఠశాలల రెన్యూవల్ కోసం రూ.లక్ష లంచం డిమాండ్
- ఇన్‌చార్జి డీఈవో హోదాలో వెంకట్‌రెడ్డి ఒత్తిడి
- విసిగి వేసారి ఏసీబీని ఆశ్రయించిన బాధితుడు
- కలెక్టర్ చాంబర్ ముందే ఏసీబీ రహస్య ఆపరేషన్
- ఇద్దరు జూనియర్ అసిస్టెంట్లు సైతం పట్టివేత

వరంగల్ క్రైం/హనుమకొండ కలెక్టరేట్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): అయన జిల్లాకు అదనపు కలెక్టర్. పాలనను సక్రమంగా సాగించే కీలక బాధ్యతల్లో వున్న వ్యక్తి. అవినీతి, అక్రమాలను అదుపు చేయడంలో కీలకంగా వ్యవహరించాల్సిన ఉన్నతాధికారి. కానీ అయనే లంచం డబ్బులకు కక్కుర్తిపడి ఏసీబీకి అడ్డంగా దొరికిపోయాడు. కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో రూ.60వేల నగదు తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. ఈ సంఘటన హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం సాయంత్రం జరిగింది. ఆయనతో ఇద్దరు విద్యాశాఖ ఉద్యోగులు కూడా ఏసీబీ వలలో

(మిగతా 6లో..)

అవినీతి మకిలి..

ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డిపై గతంలోనే పలు అవినీతి ఆరోపణలున్నాయి. 2008లో నల్లగొండ జిల్లాలో రెవెన్యూశాఖలో పనిచేస్తున్న క్రమంలో ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నాడని ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. ఆ కేసు కొనసాగుతున్నట్లు ప్రస్తుత దర్యాప్తులో వెలుగులోకి వచ్చిందని ఏసీబీ డీఎస్పీ సాంబయ్య తెలిపారు. కాగా గతంలో పనిచేసిన పలు చోట్ల వెంకట్‌రెడ్డి అవినీతికి పాల్పడ్డట్లుగా ఆరోపణలు ఉండటం గమనార్హం.





నర్సంపేటలో బహిరంగ సభా వేదికపై అభివాదం చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం..
- పంచాయతీ ఎన్నికల్లో అభివృద్ధికి కృషి చేసేవాళ్లనే ఎన్నుకోవాలి
- చదువుకుంటే విద్యార్థుల తలరాతలు మారుతాయి
- రైతులు పండించే ప్రతీ గింజను కొనుగోలు చేస్తాం
- రైతు భరోసా, రుణమాఫీ అమలు చేశాం..
- సమ్మక్క-సారలమ్మ స్ఫూర్తితో రెండేళ్ల ప్రజాపాలన పూర్తి
- నర్సంపేట సభలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి



మాట్లాడుతున్న పొంగులేటి, బలరాంనాయక్, దొంతి మాధవరెడ్డి

హైదరాబాద్ తరహాలో వరంగల్ అభివృద్ధి

నర్సంపేట, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : హైదరాబాద్ తరహాలో వరంగల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. వరంగల్ జిల్లా నర్సంపేటలోని వైద్య కళాశాల సమీపంలో శుక్రవారం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. తొలుత నియోజకవర్గంలో రూ:531 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల సభలో ప్రసంగించారు. హైదరాబాద్ తరహాలో వరంగల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే బాధ్యతను తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. వరంగల్‌లో ఔటర్ రింగ్ రోడ్డుతోపాటు ఎయిర్‌పోర్టు, అండర్ డ్రైయినేజీ నిర్మాణం చేస్తామన్నారు.

రెండేళ్ల ప్రజాపాలన పూర్తి

వందల ఏళ్ల చరిత్ర కలిగిన సమ్మక్క-సారలమ్మల పోరాట స్ఫూర్తి, దొడ్డి కొమురయ్య, వీరనారి చాకలి ఐలమ్మ, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు, కాకతీయ యూనివర్సిటీ ఉద్యమాలు, ప్రొఫెసర్ జయశంకర్ స్ఫూర్తితో

(మిగతా 7లో..)

మందు సీసాలకు ఆశపడొద్దు..

హాఫ్, ఫుల్‌కు ఆశపడి ఓట్లు వేస్తే గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడుతుందని సీఎం అన్నారు. అందుకే గ్రామాభివృద్ధికి కృషి చేసే మంచి వ్యక్తులను సర్పంచ్‌లుగా ఎన్నుకుంటే, వారు మంత్రులు, ఎమ్మెల్యేలను కలిసి గ్రామాల అభివృద్ధికి పాటుపడతారని పేర్కొన్నారు. అలాంటి వారిని ఎన్నుకోవాలని సీఎం ప్రజలకు, మహిళలకు పిలుపునిచ్చారు.



నర్సంపేటలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి



విజయోత్సవ సభకు హాజరైన జనం

అర్ధరాత్రి వరకు కొనసాగిన నామినేషన్లు

మూడో విడత చివరి రోజు భారీగా తరలివచ్చిన అభ్యర్థులు

వరంగల్ సిటీ, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో మూడో విడత ఎన్నికల జరిగే ఖానాపురం, చెన్నారావుపేట, నర్సంపేట, నెక్కొండ మండలాల్లో శుక్రవారంతో నామినేషన్ల గడువు ముగిసింది. దీంతో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల కోసం నామినేషన్లు వేసేందుకు అభ్యర్థులు ఎన్నికల కార్యాలయాలకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఉదయం పది గంటల నుంచి అధికారులు నామినేషన్లను స్వీకరిస్తున్నప్పటికీ సాయంత్రం ఐదు గంటల వరకు కూడా ప్రక్రియ పూర్తి కాలేదు. దీంతో సాయంత్రం ఐదు గంటలలోపు కార్యాలయాలలో ఉన్నవారికి నామినేషన్లను వేసేందుకు అధికారులు అవకాశం కల్పించారు. ఫలితంగా అర్ధరాత్రి వరకు అధికారులు నామినేషన్లను స్వీకరించారు. మొదటి రోజు 51 మంది సర్పంచ్ అభ్యర్థులు, 73 మంది వార్డు స్థానాలకోసం నామినేషన్లు వేశారు. రెండో రోజు 193 సర్పంచ్, 576 వార్డు సభ్యుల నామినేషన్లు వేశారు. చివరి రోజు పెద్ద ఎత్తున అభ్యర్థులు రావడంతో నామినేషన్ల పర్వం అర్ధరాత్రి వరకు కొనసాగింది. ఎన్ని నామినేషన్లు వచ్చాయనే విషయం అధికారులు వెల్లడించలేదు.

నిబంధనలను పటిష్ఠంగా అమలు చేయాలి

- ఎన్నికల్లో సూక్ష్మ పరిశీలకుల విధులు కీలకం
- ఎన్నికల జిల్లా పరిశీలకుడు శివకుమార్ నాయుడు
- కలెక్టరేట్‌లో మైక్రో అబ్జర్వర్‌లకు శిక్షణ
- ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ సిబ్బంది కేటాయింపు



శిక్షణ శిబిరంలో మాట్లాడుతున్న శికుమార్ నాయుడు

హనుమకొండ కలెక్టరేట్, డిసెంబరు5(ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో సూక్ష్మపరిశీలకుల పాత్ర ఎంతో కీలకమని గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా పరిశీలకుడు శివకుమార్ నాయుడు అన్నారు. హనుమకొండలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం సూక్ష్మపరిశీలకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమార్ నాయుడు మాట్లాడుతూ.. సాధారణ పరిశీలకులు ఎలక్షన్ కమిషన్‌కు కన్నులవంటివారని, వీరి ద్వారానే ఎలక్షన్ కమిషన్ ఎన్నికల ప్రక్రియను పరిశీలిస్తారన్నారు. అందువల్ల సూక్ష్మపరిశీలకులు ఎన్నికల రోజు తగు జాగ్రత్తలతో ఉండి ఎన్నికల ప్రక్రియలో జరిగే ప్రతీ అంశం నిబంధనల ప్రకారం జరిగేలా పరిశీలించాలని, వాటికి సంబంధించిన రిపోర్టులను తయారుచేయాలని అన్నారు. అదేవిధంగా ఓట్ల లెక్కింపు కార్యక్రమం, ఉప సర్పంచ్ ఎన్నిక మొదలైనవి ఎలక్షన్ కమిషన్ నిబంధనల ప్రకారం జరిగేలా చూడాలన్నారు. హనుమకొండ జిల్లాలో మొత్తం 58 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించి 70మంది సూక్ష్మపరిశీలకులను నియమించామన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎన్నికల అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీరమాకాంత్, జిల్లా పరిషత్ సీఈవో రవి, తదితర అధికారులు పాల్గొన్నారు.

పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్

గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకుడు శికుమార్ నాయుడు, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్‌ల సమక్షంలో శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించారు. జిల్లాలోని భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డుస్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు,

(మిగతా 6లో..)

వాహనాల తనిఖీలో రూ.4.38 లక్షలు స్వాధీనం



చంద్రుగొండ క్రాస్ రోడ్ వద్ద అధికారులు స్వాధీనం చేసుకున్న నగదు

నెక్కొండ, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : వరంగల్ జిల్లా నెక్కొండ మండలం చంద్రుగొండ క్రాస్ రోడ్ వద్ద శుక్రవారం సాయంత్రం ఎన్నికల ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులు రూ.4.38 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. ఎలక్షన్ ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారి పుష్పలత తెలిపిన వివరాల ప్రకారం.. భద్రాది కొత్తగూడెం జిల్లా చింతలపాడు మండలం గుండాల గ్రామానికి చెందిన గాందర్ల సతీష్‌కుమార్, అతడి భార్య స్వప్న కారులో పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ వెళ్లి అక్కడి నుంచి కరీంనగర్‌కు వెళ్తున్నారు. ఈ క్రమంలో చంద్రుగొండ క్రాస్ రోడ్ వద్ద అధికారులు వారి వాహనాన్ని తనిఖీ చేయగా రూ.4.38 లక్షలు బయటపడ్డాయి. వాటికి సంబంధించి సతీష్‌కుమార్ ఆధారాలు చూపకపోవడంతో స్వాధీనం చేసుకున్నారు. ఆ సమయంలో కలెక్టర్ సత్యశారద కూడా ఉన్నారు. కాగా, సతీష్‌కుమార్ హైదరాబాద్‌లో వ్యాపారం చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ పి.రవి, పీసీ రమేశ్, జీపీవో రజినీకాంత్ ఉన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కొరడా

- బీఎన్ఎస్‌తో పాటు పంచాయతీరాజ్ చట్టంలో 'కోడ్' సెక్షన్లు
- జరిమానా, జైలు శిక్షలతో కఠినంగా చట్టాలు

7

కల్యాణ మండప పనుల్లో కదలిక

- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆదేశాలకు మోక్షం

6



గ్రానైట్ రాతి స్తంభాలను వేయిస్తంభాల ఆలయానికి తరలిస్తున్న సిబ్బంది

ఈశ్వరాచారి త్యాగాన్ని వృథాకానివ్వం

- శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్

6



అమరవీరుల స్థూపం వద్ద కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న బీసీ సంఘాల నాయకులు, బీఆర్ఎస్ నాయకులు

వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లి॥ వరంగల్

పరిపాలన కార్యాలయం ఇ.నెం.11-15-107, 'ఓ'సిటీ రోడ్, కాశిబుగ్గ, వరంగల్.
రిజిస్టర్ నెం.900/31.12.1994

డిమాండ్ నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002(రూల్స్)లోని 3(1)తో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (SARFASI Act) లోని సెక్షన్ 13(2) నిబంధనల ప్రకారం.

దిగువ సంతకము దారు వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లి॥ వరంగల్ యొక్క అధీకృత అధికారిగా (SARFAESI ACT, 2002) మరియు రూల్ 3(1)తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారులను వినియోగించి ఈ క్రింద ఇవ్వబడిన వివరాల ప్రకారము డిమాండ్ నోటీసులను దిగువ జాబితాలో గల రుణగ్రహీతలను/హామీదారులను కోరుతూ సదరు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద 60 రోజులలో నోటీసులో తెలిపిన మొత్తాలను తిరిగి చెల్లించవలసినదిగా జారీచేసినారు. నోటీసులను రుణగ్రహీతలకు మరియు వారి హామీదారులకు స్పీడ్‌పోస్ట్ ద్వారా బట్వాడా చేయడము జరిగినది. రుణగ్రహీతలు మరియు వారి హామీదారులు అప్పు బకాయిలు / వాయిదాలు / వడ్డీ తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ క్రింద తెలిపిన తేదీల నాటికి మీ అప్పు ఖాతాలను RBI వారి మార్గదర్శకాలకు అనుగుణంగా NPA ఖాతాలుగా వర్గీకరించబైనదిగా తెలియజేయడమైనది. సదరు తేదీనాటికి దిగువ చూపిన ప్రకారం మీ అకౌంట్‌లో బకాయి మొత్తమును SARFAESI ACT 2002 డిమాండ్ నోటీసు రూల్ 3(1)లోని నిబంధనల ప్రకారము ఈ ప్రచురణ నుండి 60 రోజులలో అప్పు మొత్తమును చెల్లించవలసినదిగా రుణగ్రహీతలను / హామీదారులను కోరడమైనది.

ఋణం యొక్క తిరిగి చెల్లింపు కొరకు సెక్యూరిటీగా ఈ దిగువ తెలిపిన ఆస్తులను సంబంధిత రుణగ్రహీతలు / హామీదారులు బ్యాంకునకు తనఖా పెట్టబడినవి.

NGO'S COLONY బ్రాంచ్ బాకీదారులు

క్ర. సం.	చిరునామాతో రుణగ్రహీతల పేరు	హామీదారులు	NPA తేది	డిమాండ్ నోటీసు ప్రకారము క్లెయిమ్ చేయబడిన మొత్తం
1.	Ac.No.200720640000019 M/s. రమేష్ రెస్టారెంట్ & బార్ ప్రొ. శ్రీ వేముల విష్ణు S/o. వీరస్వామి ఇ.నెం.3-10-128, రెడ్డికాలనీ, హన్మకొండ.	1) శ్రీమతి వేముల అలియాస్ దొనికెన జ్యోతి W/o. వేముల విష్ణు ఇ.నెం.3-10-128, రెడ్డికాలనీ, హన్మకొండ. 2) శ్రీ కొమ్మెర సంతోష్ కుమార్ S/o. భద్రయ్య ఇ.నెం.13-6-118, మట్టెవాడ, వరంగల్.	30-06-2025	రూ. 41,61,120/- (తేది : 18.11.2025 నాటికి)
	సెక్యూర్డ్ ఆస్తి వివరములు : శ్రీ వేముల విష్ణు గారికి చెందిన RCC Building ఇ.నెం.3-10-178, విస్తీర్ణము 177.77 చ.గ. వికాస్ నగర్, రెడ్డి కాలనీ, హన్మకొండ, వరంగల్ మున్సిపల్ లిమిట్స్‌లో కలది. హద్దులు : ఉత్తరం : ఇ.నెం.3-10-127, శ్రీ దేవేందర్ రావు గారి ఇల్లు, దక్షిణం : ఇ.నెం.3-10-129, శ్రీ కె. జయప్రకాశ్ గారి ఇల్లు, తూర్పు : 40 ఫీట్ల రోడ్, పడమర : 15 ఫీట్ల వైడ్ లేన్.			

HANUMAKONDA బ్రాంచ్ బాకీదారులు

క్ర. సం.	చిరునామాతో రుణగ్రహీతల పేరు	హామీదారులు	NPA తేది	డిమాండ్ నోటీసు ప్రకారము క్లెయిమ్ చేయబడిన మొత్తం
2.	TL A/c.200318570000036 & SOD - OM A/c.200320640000038 M/s. బాలాజీ ఎంటర్‌ప్రైజెస్ H.P. గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ ఇ.నెం.1-7-874/ఏ, హంటర్‌రోడ్, హన్మకొండ. పార్ట్‌నర్స్ : 1) శ్రీ పింగిళి వెంకటేశ్వర్ రావు S/o. కీ.శే. మృత్యుంజయరావు 2) శ్రీమతి పింగిళి రమాదేవి W/o. శ్రీ పింగిళి వెంకటేశ్వర్ రావు ఇ.నెం.2-5-350, నక్కలగుట్ట, హన్మకొండ. ప్రస్తుత చిరునామా : ఇ.నెం1-9-1235/25, ఫ్లాట్ నెం.501, శ్రీనివాస నిలయం, రామారావు కాలనీ, విష్ణుప్రియ గార్డెన్స్ దగ్గర హంటర్ రోడ్, హన్మకొండ.	1) శ్రీ ఉమ్మెతల సుదీశ్వర్ రావు తండ్రి : నర్సింహారావు ఇ.నెం.2-5-246, నక్కలగుట్ట, హన్మకొండ. 2) శ్రీ వేలూరి మాధవ్, తండ్రి : రమేష్ ఇ.నెం.23-6-263/ఏ, హంటర్‌రోడ్, శాయంపేట, హన్మకొండ. 3) శ్రీ సొంగ్వేకర్ రాజేశ్వర్ రావు తండ్రి : వెంకట్‌రావు, ఇ.నెం.15/బి, ఏపిహెచ్‌బి కాలనీ, నిర్మల్-504106	1) TL A/c. On 24.05.2020 2) SOD - OM A/c. On 14.04.2020	1) రూ. 87,85,386/- (25.11.2025 నాటికి) మరియు 2) రూ.55,73,972/- (25.11.2025 నాటికి) మొత్తము అప్పు బాకీ రూ. 1,43,59,358/- (25.11.2025 నాటికి)
	సెక్యూర్డ్ ఆస్తి వివరములు : శ్రీ పింగిళి వెంకటేశ్వర్ రావు గారికి చెందిన ఓపెన్ ల్యాండ్ మరియు LPG స్టోరేజ్ షెడ్ / గోడౌన్, కాజీపేట జాగీర్, గ్రామం. సర్వే నెం.264, మండలం: హన్మకొండ, (ప్రస్తుతము కాజీపేట్ మండలం)లో కలది. విస్తీర్ణము ఎ.0.13 గుంటలు Or 1573 చ.గజ. హద్దులు : తూర్పు : ఇతరుల వ్యవసాయ భూమి, పడమర : బండారి లక్ష్మీ వ్యవసాయ భూమి సర్వే నెం.264, ఉత్తరం : 40 ఫీట్ల రోడ్, దక్షిణం : శ్రీమతి బండెల నర్సమ్మ గారి వ్యవసాయ భూమి			
3.	SOD - OM A/c.200320640000013 M/s. శ్రీ రాఘవేంద్ర బయోటెక్ ఇండస్ట్రీస్, ప్రొ॥ శ్రీ పొనుగోటి విద్యనాథ రావు, తండ్రి : వెంకటరామారావు, ఇ.నెం.35-3-1326, వాటర్ ట్యాంక్ వెనుక, రోడ్ నెం.1, శ్రీ వెంకటేశ్వర కాలనీ, గోపాలాపూర్, హన్మకొండ.	1) శ్రీమతి పొనుగోటి మంజుల భర్త : శ్రీ పొనుగోటి విద్యనాథరావు, ఇ.నెం.35-3-1326, వాటర్‌ట్యాంక్ వెనుక, రోడ్ నెం.1, శ్రీ వెంకటేశ్వర కాలనీ, గోపాల్‌పూర్, హన్మకొండ. 2) శ్రీ మరిపెల్లి యశ్వంత్ తండ్రి : రమేష్, ఇ.నెం.35-3-1326, వాటర్‌ట్యాంక్ వెనుక, రోడ్ నెం.1, శ్రీ వెంకటేశ్వర కాలనీ, గోపాల్‌పూర్, హన్మకొండ.	30.12.2024	రూ. 81,03,493/- (25.11.2025 నాటికి)
	సెక్యూర్డ్ ఆస్తి వివరములు : Property No.1 శ్రీమతి పొనుగోటి మంజుల గారికి చెందిన ఓపెన్ ప్లాట్, 491, చ.గజ. GWMC limits, లో కలది, సర్వే నెం.123, హసన్‌పర్తి గ్రామం మరియు మండలం, జిల్లా : హనుమకొండ. హద్దులు: తూర్పు: అమ్మినవారి భూమి, పడమర: ఇతరుల భూమి, ఉత్తరం: ఎ. కుమారస్వామి గారి ఓపెన్ ప్లాట్, దక్షిణం: విజయలక్ష్మి గారి ఓపెన్ ప్లాట్. Property No.2 శ్రీమతి పొనుగోటి మంజుల గారికి చెందిన ఓపెన్ ప్లాట్, 190, చ.గజ. GWMC limits, లో కలది, సర్వే నెం.123, హసన్‌పర్తి గ్రామం మరియు మండలం, జిల్లా : హనుమకొండ. హద్దులు: తూర్పు: అంబాల రోడ్, పడమర: శ్రీమతి పొనుగోటి మంజుల గారి ప్లాట్, ఉత్తరం: ఎ. కుమారస్వామి గారి ఓపెన్ ప్లాట్, దక్షిణం: విజయలక్ష్మి గారి ఓపెన్ ప్లాట్.			

పైన తెలిపిన తేదీ నుండి అంగీకరించిన ప్రకారముగా కాంట్రాక్టుచువల్ రేట్ల వంతున తదుపరి వడ్డీతో సహా చెల్లించవలసినదిగా గమనించగలరు.

ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలో పైన తెలిపిన మొత్తము మరియు దానిపై కాంట్రాక్టుచువల్ వడ్డీ రేట్‌తో సదరు మొత్తము చెల్లించవలసిందిగా ఇందుమూలముగా మిమ్మల్ని కోరడమైనది. లేని యెడల పైన తెలిపిన సెక్యూరిటీని అమలుచేయుటకు SARFAESI ACT చట్టము ప్రకారము తదుపరి చర్య చేపట్టుటకు దిగువ సంతకందారు కట్టుబడి ఉంటారు. సెక్యూరిటీ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయము కొరకు సంబంధిత చట్టములోని 13(8)లోని నిబంధనలను గమనించవలసినదిగా రుణగ్రహీతలను/హామీదారులను కోరడమైనది.

ప్రదేశం : వరంగల్.
తేది : 05.12.2025

సం/- అధీకృత అధికారి
వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లి.,

పెద్దల మాట

నాటి, నేటి ఎన్నికలకు వ్యత్యాసం ఉంది

• మహ్మద్ హుస్సేన్, ఏకగ్రీవ మాజీ సర్పంచ్, రేబల్లె



నాడు జరిగిన ఎన్నికలకు.. నేడు జరుగుతున్న ఎన్నికలకు చాలా వ్యత్యాసం ఉంది. ఎన్నికలు వచ్చినపుడు గ్రామస్థులం సమావేశమై ఏకాతాటిపై నిలిచి చర్చించుకొని ఐకమత్యంగా ఉండి ఎన్నికలకు పోకుండా ఏకగ్రీవం చేసుకునేవాళ్లం. దుగ్గొండి మండలంలోని రేబల్లె గ్రామంలో 8 సార్లు జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నాలుగు దఫాలుగా ఏకగ్రీవంగా ఎన్నికలు జరుపుకున్నాం. 1991, 1996లో ఉప సర్పంచ్‌గా, 2001లో సర్పంచ్‌గా నేను ఏకగ్రీవంగా ఎంపికయ్యాను. మద్యం, డబ్బుకు దూరంగా ఉండేవారం. ఎన్నికలు జరిగినపుడు పోటీలో ఉండే వ్యక్తికి ఖర్చుల కోసం గ్రామంలో చందాలు వసూళ్లు చేసుకునేవారం. ఎన్నికల ఖర్చును భరించే వారం. నేడు అందుకు విరుద్ధంగా ఎన్నికలు సాగుతున్నాయి. నేడు పేదవాడు పోటీ చేసే అవకాశం లేకుండా పోయింది.

- దుగ్గొండి(ఆంధ్రజ్యోతి)

బుజ్జగింపులు, బేరసారాలు ఫలించేనా...

• నేటితో ముగియనున్న నామినేషన్ల ఉపసంహరణ

గీసుగొండ, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : రెండో విడత సర్పంచ్‌ల ఎన్నికలకు నామినేషన్‌ల ఉపసంహరణ గడువు శనివారంతో ముగియనుండటంతో బుజ్జగింపులు, బేరసారాలు మండలంలోని పలు గ్రామాల్లో గుట్టుచప్పుడు కాకుండా సాగిస్తున్నారు. పార్టీలను పక్కన పెట్టి ఎవరిదారిలో వారు చిత్ర, విచిత్ర లోపాయికారికంగా పొత్తులకు సిద్ధపడుతున్నారు. మండలంలో 21 గ్రామ సర్పంచ్‌లకు ఆయా పార్టీల మద్దతుదారుల నుంచి 174 నామినేషన్‌లు, 188 వార్డు సభ్యులకు 598 నామినేషన్‌లు వచ్చాయి. అయితే నామినేషన్‌లు వేసిన కొద్ది మంది పార్టీకి కట్టుబడి ఉండగా, మరికొందరు కొత్త ఆలోచనలు చేస్తున్నట్లు తెలిసింది. ఎలాగైనా సర్పంచ్ పదవిని దక్కించుకోవాలని బేరసారాలకు కూడా దిగుతున్నట్లు సమాచారం. అయితే తమ అభ్యర్థులు ఎక్కడ చేయి జారుతారోనని ఆయా పార్టీలు ముందస్తుగా జాగ్రత్తపడుతున్నాయి. అనుమానం ఉన్న అభ్యర్థులను విత్‌డ్రా చేసుకోకుండా శనివారం వరకు అండర్ గ్రౌండ్‌కు తరలిస్తున్నారు. మేజర్ గ్రామ పంచాయతీలైన వంచనగిరిలో సర్పంచ్‌కు 13, ఎలుకుర్తిలో 4, గీసుగొండలో 6 నామినేషన్‌లు వేశారు.

ప్రముఖ పార్టీలకు రెబల్స్ దెబ్బ

పర్వతగిరి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు రెబల్ అభ్యర్థులతో తలనొప్పిగా మారింది. పర్వతగిరి మండలంలో ని 33 గ్రామ పంచాయతీల్లో మూడు గ్రామాలు ఏకగ్రీవాలు కాగా, 30 గ్రామాల్లో ఈ నెల 11న ఎన్నికలు జరగనున్నాయి. గ్రామాల్లో ప్రధాన పార్టీలు బలపరిచిన అభ్యర్థులే కాకుండా ఒక్కో పార్టీ నుంచి ఇద్దరు ముగ్గురు రెబల్స్ ఉండడంతో పార్టీల నాయకత్వం తలలు పట్టుకుంటున్నారు. నామినేషన్ విత్ డ్రా రోజు ఎంత ప్రయత్నం చేసినా ఫోన్లు స్విచ్ ఆఫ్ చేసి పెట్టుకుని టచ్‌లో లేకుండా పోయారు.

అందరీ నోట అదే మాట...

గ్రామాల్లో పెరిగిపోయిన కోతులు, కుక్కల బెడదతో రెండేళ్లుగా స్థానిక సర్పంచులు లేని కారణంగా ఈ సమస్య జటిలంగా మారింది. దీంతో అభ్యర్థులు తమ మొదటి హామీగా కోతులను, కుక్కలను పట్టి తరిమేస్తామని చెపుతూ ప్రచారం సాగిస్తున్నారు. ప్రజలు సైతం వాటినే ప్రధాన డిమాండ్ పెట్టడంతో అభ్యర్థులు ఆ దిశగా సోషల్ మీడియాలో సైతం పెట్టి గ్రామాలకు చేసే పనులను వివరిస్తున్నారు.

నేడు నామినేషన్ల

ఉపసంహరణలు

• గ్రామాల్లో ప్రారంభమైన బుజ్జగింపులు

దుగ్గొండి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 14న గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యులకు ఎన్నికలు ఉన్నందున, శనివారం నామినేషన్‌ల స్వీకరణ కేంద్రాల్లో ఉప సంహరణలు ఉండడంతో రెబల్‌గా వేసిన నామినేషన్‌ల ఉప సంహరణ బుజ్జగింపులు ప్రారంభమయ్యాయి. 34 గ్రామ పంచాయతీలకు 186, 282 వార్డు సభ్యులకు 749 మంది నామినేషన్‌లు వేశారు. కొన్ని గ్రామాల్లో రెండు నుంచి మూడు వరకు ఒకే పార్టీ సభ్యులు నామినేషన్‌లు దాఖలు చేశారు. పార్టీ బలపరిచిన అభ్యర్థి కాకుండా రెబల్‌గా వేశారు. శనివారం 3 గంటల వరకు నామినేషన్‌ల ఉప సంహరణ గడువు ఉండడంతో ఆయా పార్టీ నాయకులు నామినేషన్‌లు రెబల్‌గా వేసిన వారిని బుజ్జగింపుల పర్వం కొనసాగుతుంది. సర్పంచ్ ఎన్నికల్లో ఆయా పార్టీలు బలపరిచిన అభ్యర్థులను గెలిపించే ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నక్రమంలో రెబల్ అభ్యర్థుల నామినేషన్లు పార్టీ నాయకులకు తలనొప్పిగా తయారయ్యాయి.

వర్ధన్నపేట మండలంలో ద్విముఖ పోరే..!

నువ్వా.. నేనా అన్నట్లుగా కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు

ఐదు స్థానాలకే పరిమితమైన బీజేపీ

వర్ధన్నపేట రూరల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : గ్రామ పంచాయతీ ఎన్నికలు వర్ధన్నపేట మండలంలో ద్విముఖ పోరే కొనసాగుతోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు బలపర్చిన అభ్యర్థులు నువ్వా నేనా అన్నట్లుగానే ప్రచారం సాగిస్తున్నారు. 18 గ్రామాలకు గాను 2 గ్రామాలు ఏకగ్రీవంగా కాగా, 16 గ్రామాలు పోటీలో ఉన్నాయి. అన్ని చోట్ల ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు పోటీలో ఉండగా, బీజేపీ కేవలం ఐదు స్థానాలకే పరిమితమైంది. ఈనెల 11న పోలింగ్ ఉన్న తరుణంలో మరో 5 రోజుల సమయం ఉండడంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఓటర్లను అభ్యర్థులు చుట్టేస్తున్నారు.

ఉప్పరపెల్లిలో అత్యధికంగా 12 మంది పోటీ..

16 గ్రామాల్లో బరిలో అభ్యర్థులకు కొన్ని చోట్ల ఊరట లభిస్తుండగా, మరికొన్ని చోట్ల రెబల్స్ స్వతంత్ర అభ్యర్థులు ఉండడంతో ఓట్లు చీలే అవకాశం ఉందని ఆందోళన చెందుతున్నారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో 12 మంది అభ్యర్థులు పోటీ చేస్తుండగా అందులో స్వతంత్ర అభ్యర్థులే 10 మంది ఉండడం విశేషం. అందులోను సీనపెల్లి అనే ఇంటి పేరు గల వారే తొమ్మిది మంది పోటీ చేస్తుండడంతో ఓటర్లు కన్ఫ్యూజన్ అవుతున్నారు. ఇక చిన్న గ్రామాలైన బండౌతపురం గ్రామంలో నుంచి 8 మంది, అంబేడ్కర్ నగర్‌లో 7 గురు పోటీలో ఉన్నారు. ప్రధాన గ్రామాలైన ఇల్లంద, దమ్మన్నపేటలో ఐదారుగురు బరిలో ఉండగా, నల్లబెల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇద్దరు అభ్యర్థులు ఉండగా, వారికి వ్యతిరేకంగా బీజేపీ, బీఆర్ఎస్, ఎమ్మార్పీఎస్ మద్దతుతో ఒకరే అభ్యర్థిని నిలబెట్టారు. మిగతా గ్రామాల్లో ఇద్దరు ముగ్గురు సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.

హోరెత్తుతున్న ప్రచారాలు...

మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రచారాలు హోరెత్తిస్తున్నారు. అభ్యర్థులకు ఎన్నికల సంఘం కేటాయించిన గుర్తులను చేతిలో పట్టుకుని కరపత్రాలు పంచుతూ ఇంటింటికి తిరుగుతున్నారు. ఇప్పటికే వర్ధన్నపేట మండలంలోని అన్ని గ్రామాల్లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తన ప్రచారాన్ని ముగించాడు. బీజేపీ మాజీ ఎమ్మెల్యేలు కొండేటి శ్రీధర్, వన్నాల శ్రీరాములు, టి. రాజేశ్వర్‌రావు సైతం ప్రచారం చేయగా, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కాంగ్రెస్ పార్టీ తరపున ప్రచారానికి సిద్ధమవుతున్నారు.

లేచింది మహిళాలోకం



రంగాపురంలో నామినేషన్ల కోసం ఎదురుచూస్తున్న మహిళలు

ఖానాపురం, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి) : గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు మేము సైతం అంటూ మహిళాలోకం ముందుకు కదిలారు. మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్లకు శుక్రవారం చివరి రోజు కావడంతో నామినేషన్ల కోసం బారులు తీరారు. రాగంపేట, కొత్తూరు, రంగాపురం గ్రామాలకు రంగాపురం జీపీలో నామినేషన్లను స్వీకరించారు. మూడు గ్రామాల నుంచి సర్పంచ్‌లుగా, వార్డు సభ్యులుగా పోటీ చేయనున్న మహిళలంతా ఒకచోట చేరడంతో పండుగ వాతావరణం నెలకొంది. మహిళల్లో రాజకీయ చైతన్యం పెరిగిందనడానికి ఇదో ఉదాహరణ.

నలుగురిపై న్యూసెన్స్ కేసు

గీసుగొండ, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : 16వ డివిజన్ ధర్మారంలో నలుగురు వ్యక్తులు మద్యం సేవించి డ్రైనేజీ పైపు పలిగి ఉందని దానిని వెంటనే రిపేరు చేయాలని డిమాండ్ చేస్తూ రాకపోకలకు ఇబ్బందులు కలిగించిన రంగు ప్రశాంత్, గట్టు అవినాష్, బండి అనిల్, రంగు చక్రిలపై పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ విశ్వేశ్వర్ తెలిపిన శుక్రవారం సాయంత్రం గ్రామంలోని అంతర్గత రోడ్డు పగిలి ఉన్న చోట వెంటనే రిపేరు చేయాలని నలుగురు స్కూల్ బస్సును అడ్డుకున్నారు. బస్సు డ్రైవర్ వల్లెం రాజు దిగి బస్సు ఆపడం వల్ల పిల్లలు ఇబ్బందులు పడుతారని చెప్పినా వారు వినకుండా పైపు రిపేరు చేసే వరకు బస్సును పోనివ్వమని బూతులు తిట్టారు. దీంతో డ్రైవర్ 100 డయల్‌కు చేయగా పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి నలుగురిని అదుపులోకి తీసుకొని రాకపోకలను పునరుద్ధరించారు. బస్సు డ్రైవర్ ఫిర్యాదు మేరకు వారిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఎవరైనా పబ్లిక్ న్యూసెన్స్ చేస్తూ ఇతరులకు, శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తే ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు.

దివ్యాంగులు అన్ని రంగాలో రాణించాలి

దుగ్గొండి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : దివ్యాంగుల అన్ని రంగాలో రాణించాలని ఎంఈవో వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండలంలోని ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల తల్లి దండ్రులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయగా ఎంఈవో పాల్గొని మాట్లాడుతూ దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు పోవాలన్నారు. దివ్యాంగులకు ప్రభుత్వం చేయూతను ఇస్తుందన్నారు. దివ్యాంగులకు ప్రోత్సాహక బహుమతులు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల బోధన చేస్తున్న ఉపాధ్యా యులు కుసుమ రవి, సంజీవ్ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

ఖానాపురం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని డీసీఓ నీరజ అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు శుభ్రం చేసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. నిబంధనల ప్రకారం తేమ శాతం ఉన్న ధాన్యాన్ని వెంటనే కాంటాలు పెట్టాలని సిబ్బందికి సూచించారు. ప్యాడీ క్లీనర్‌లో శుభ్రం చేసిన ధాన్యానికి 41కిలోలు మాత్రమే కాంటా పెట్టాలన్నారు. ఎవరైనా అధికంగా కాంటా పెడితే చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ ఆంజనేయులు, సిబ్బంది రాజు, వినయ్, వీరేశ్ తదితరులు పాల్గొన్నారు.

గంగదేవిపల్లిని సందర్శించిన ఏపీ వాసులు



గంగదేవిపల్లిని సందర్శించి సీడీసీ సభ్యులు

గీసుగొండ, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని జాతీయ ఆదర్శ గ్రామం గంగదేవిపల్లిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సత్యసాయి, అనంతపురం జిల్లాలకు చెందిన అగలి, పుట్లూరు మండలాల నుంచి 40 మంది కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ట్రైయినింగ్ మేనేజర్ కూసం రాజమౌళి గంగదేవిపల్లి నూతన గ్రామపంచాయతీ ఏర్పడిన తీరు, గ్రామాభివృద్ధిని, ప్రజల స్వచ్ఛంద భాగస్వామ్యం, సాధించిన అవార్డుల గురించి బృందానికి వివరించారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ డెవలప్‌మెంట్ ట్రస్ట్ సభ్యుడు రామాంజనేయులు, రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ ప్రోగ్రాం ఆఫీసర్ ఓబలేష్, కొట్టె రమాదేవి, ఆర్పీలు మేడిద సుశీల, గూడ సరోజన తదితరులు పాల్గొన్నారు.

మీనాక్షి నటరాజన్‌ను కలిసిన నవీన్‌రాజు

గీసుగొండ, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌ను పార్టీ జిల్లా నాయకుడు గోపాల నవీన్‌రాజ్ శుక్రవారం హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ పటిష్టత కోసం యువతను మరింత సంసిద్ధత చేయాలని ఆమె సూచించనట్లు నవీన్‌రాజు తెలిపారు.

ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలి



బుధరావుపేటలో నామినేషన్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎన్నికల పరిశీలకురాలు బాల మాయాదేవి, కలెక్టర్ సత్యశారద

ఖానాపురం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా ఎన్నికల పరిశీలకురాలు బాల మాయాదేవి, కలెక్టర్ సత్యశారద అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని బుధరావుపేట, ఖానాపురంలలో నామినేషన్ల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 5 గంటల వరకు నామినేషన్ కేంద్రాలకు వచ్చిన వారి నామినేషన్లను పరిగణలోకి తీసుకోవాలన్నారు. అధికారులు పారదర్శకంగా విధులు నిర్వహించాలి. ఎన్నికల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ రాంరెడ్డి, తహసీల్దార్ రమేశ్, ఎంపీడీఓ అద్వైత, మండల స్పెషలాఫీసర్ సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

• నెక్కొండ (ఆంధ్రజ్యోతి) : నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ సెంటర్‌ను వరంగల్ కలెక్టర్ సత్యశారద శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభ్యర్థుల నుంచి నామినేషన్ పత్రాలను తీసుకునే ముందు నామినేషన్‌లకు సంబంధించి అన్ని రకాల పేపర్లు ఉన్నాయా లేదా అనే విషయాన్ని నామినేషన్ వేస్తున్న అభ్యర్థుల ముందే పరిశీలించాలన్నారు. అధికారులను నామినేషన్ సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల విధులను అధికారులు నిష్పక్షపాతంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారి సదానందం తదితరులు పాల్గొన్నారు.

• చెన్నారావుపేట (ఆంధ్రజ్యోతి) : మండలంలోని అమీనాబాద్, చెన్నారావుపేట గ్రామాల్లోని గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ సత్యశారద శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ పత్రాలను అందిస్తున్న అభ్యర్థులతో మాట్లాడారు. నామినేషన్ పత్రాలను నింపడానికి ఎంత సమయం పడుతుందో, అభ్యర్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా అధికారులు సమయం దాటిన జీపీ పరిధిలో ఉన్న వారికి టోకెన్‌లను అందించి రాత్రి ఎంత సమయం పట్టినా వారి నామినేషన్ పత్రాలను స్వీకరించాలన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జీడీసీఈవో రాంరెడ్డి, ఎంపీడీవో వెంకటశివనంద్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

• రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

నర్సంపేట, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : పంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి కలెక్టర్లు, ఎన్నికల పరిశీలకులు, పోలీస్ అధికారులతో ఎన్నికల నిర్వాహణపై వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ నర్సంపేట ఆర్డీవో కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద, సాధారణ పరిశీలకులు బాల మాయాదేవి, అదనపు కలెక్టర్ సంధ్యారాణిలతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ మొదటి, రెండో విడత నామినేషన్ల స్వీకరణలో దాఖలైన నామినేషన్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మూడో విడత నామినేషన్ల స్వీకరణ ప్రక్రి య ఈ రోజుతో ముగియనుండగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ తప్పిదాలకు తావులేకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఎన్నికల సిబ్బంది కేటాయింపు, పోస్టల్ బ్యాలెట్, బ్యాలెట్ బాక్సుల అంశాలపై సమీక్షించారు. కలెక్టర్ సత్యశారద మాట్లాడుతూ మొదటి దశ ఎన్నికల పోలింగ్‌కు కావాల్సిన బ్యాలెట్ పత్రాలను ఎంపిడీవోలకు అందజేశామన్నారు. వెబ్ కాస్టింగ్, ఓటర్ స్లిప్పులు పంపిణీ, పోస్టల్ బ్యాలెట్, సర్వీస్ ఓట్లు ఎప్పటికప్పుడు నమోదు చేయిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి కల్పన, ఎన్నికల నోడల్ అధికారులు పాల్గొన్నారు,

ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్

హనుమకొండ కలెక్టరేట్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని జిల్లా వేర్‌హౌస్ గోదాములలో భద్రపరిచిన ఎలాక్ట్రానిక్ ఓటింగ్ మిషిన్ల (ఈవీఎం)లను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అదనపు కలెక్టర్ వెంకటిరెడ్డితో కలిసి శుక్రవారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మూడ్నెళ్లకోసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని జిల్లాకు సంబంధించి స్ట్రాంగ్ రూంలను భద్రపరిచిన ఈవీఎంలను పరిశీలించారు. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్‌రూం గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల పర్యవేక్షణ గురించి వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

'లాటా' కార్యవర్గ సభ్యుడిగా పృథ్వీష్

నయీంనగర్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): అమెరికాలోని లాస్ ఏంజెల్స్ తెలుగు అసోసియేషన్ (లాటా) కార్యవర్గ సభ్యుడిగా హనుమకొండకు చెందిన కాసుల పృథ్వీష్ ఎన్నికయ్యారు. లాటా సభ్యుల మద్దతుతో ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఆయనకు ఈ పదవి దక్కింది. ఈ సందర్భంగా పృథ్వీష్ మాట్లాడుతూ.. తెలుగు సమాజసేవ, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణలో తనవంతు సేవలందిచానని చెప్పారు.విదేశాల్లో తెలుగు సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు తోడుగా యువత, భవిత అభివృద్ధి దిశగా లాటా సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలను మరింత విస్తరించేందుకు తనవంతు కృషిచేస్తానని పేర్కొన్నారు. పృథ్వీష్ విజయం పట్ల లాటా బాధ్యులు, ఓరుగల్లుకు చెందిన సుపరిచితులు అభినందనలు తెలిపారు.

కాంగ్రెస్ సభకు తరలిన నాయకులు



నెక్కొండ నుంచి కాంగ్రెస్ సభకు తరలుతున్న నాయకులు

నెక్కొండ, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : నర్సంపేటలో జరిగిన కాంగ్రెస్ పార్టీ రెండేళ్ల విజయోత్సవ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరు కాగా, నెక్కొండ మండలం నుంచి ఆరు వేల మంది కార్యకర్తలు శుక్రవారం టీపీసీసీ మెంబర్ రంజిత్‌రెడ్డి నేతృత్వంలో తరలివెళ్లారు. గ్రామాలకు ఏర్పాటు చేసిన ప్రత్యే బస్సులు, ఇతర వాహనాలో కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షకార్యదర్శులు బక్కి అశోక్, కుసుమ చెన్నకేశవులు, మార్కెట్‌చైర్మన్ రావుల హరీశ్‌రెడ్డి, డీసీసీ కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, వర్కింగ్ అధ్యక్షులు లావుడ్యా తిరుమల్, ఆవుల శ్రీనివాస్, రామాలయ కమిటీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, ఏపీజీ బండి శివకుమార్, సోషల్ మీడియా మండల కన్వీనర్ రావుల తిరుపతిరెడ్డి, నాయకులు రాచకొండ రఘు, సుబ్బారెడ్డి, మైపాల్‌రెడ్డి, ప్రభాకర్ రావు, హన్మంతరావు, పెద్దగోళ్ల రమేశ్, కెక్కెర్ల నాగయ్య, గందం సుధాకర్, కాంగ్రెస్ నాయకులు, కార్యరక్తలు తరలివెళ్లారు.

• చెన్నారావుపేట (ఆంధ్రజ్యోతి): నర్సంపేట పట్టణంలో నిర్వహించిన సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభకు మండలంలోని పలు గ్రామాలకు చెందిన నాయకులు ర్యాలీగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సిద్దెన రమేశ్, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, నెక్కొండ బ్లాక్ కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేశ్, మండల యూత్ అధ్యక్షుడు బండి హరీశ్, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

• దుగ్గొండి (ఆంధ్రజ్యోతి):నర్సంపేటలో శుక్రవారం నిర్వహించిన బహిరంగ సభకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీ నేతలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. మహిళలు ఇటీవల పంపిణీ చేసిన ఇందిరమ్మ చీరలు కట్టుకొని సభకు వెళ్లారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు చుక్క రమేశ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరి కిరణ్‌రెడ్డి, ఒలిగె నర్సింగరావు, మట్ట రాజు, రాజేశ్వర్‌రావు, జంగిల రవి , పోగాకు వెంకటేశ్వర్లు, ఎడెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ద్యాగం శివాజీ కూరతోట సురేశ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులను ఆరు గ్యారెంటీలపై నిలదీయాలి

• మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

సంగెం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను ఆరు గ్యారెంటీలపై నిలదీయాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపు నిచ్చారు. శుక్రవారం మండలంలోని గుంటూరుపల్లిలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఏర్పాటు చేసిన మండల సన్నాహక సమావేశంలో ఆయన పార్టీకి చెందిన నాయకులు, పోటీ చేసే అభ్యర్థులతో మాట్లాడుతూ గ్రామాల్లో పార్టీకి ప్రజల్లో ఉన్న ఆదరణపై ఆరా తీశారు. స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపునకు కృషి చేసి పార్టీ సత్తా చాటా లని అన్నారు. గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఏకతాటిపై ఉండి అభ్యర్థుల గెలుపు తమ గెలుపుగా భావించి కష్టపడాలని చెప్పారు. స్థానిక ఎన్నికల్లో ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను ఆరు గ్యారెంటీల అమలు విషయంపై నిలదీయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లలో చేసిన అభివృద్ధి ఏమాత్రం జరగలేదని ప్రజలందరికీ వివరించి, ప్రత్యేక తెలంగాణ సాధించేందుకు కేసీఆర్ చేసిన ఉద్యమాలను వివరించి, గత ప్రభుత్వ హయంలో చేపట్టిన అభివృద్ధిని వివరించాలని చెప్పారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో గల పోటీదారులకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు, మాజీ జడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి సారంగపాణి, ప్రధాన కార్యదర్శి జక్క మల్లయ్య, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి



ఉన్నత పాఠశాలలో విద్యాబోధన పరిశీలన చేస్తున్న ఏఎంవో సృజన్‌తేజ్

నర్సంపేటటౌన్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా అసిస్టెంట్ మానిటరింగ్ అధికారి ఉండ్రాతి సృజన్‌తేజ్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను శుక్రవారం సందర్శించి పరిశీలన చేశా రు. ఈ సందర్భంగా పాఠశాలలోని అన్ని రకాల సౌకర్యాలు, మధ్యాహ్న భోజ నం, ఉపాధ్యాయుల బోధనను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పట్టుదలతో ఇష్టంగా చదువుతే మంచి ఫలితాలు పొందుతారన్నారు. విద్యా రంగానికి ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుందని, నిబద్ధతతో బోధన చేసే ఉపాధ్యాయులు ఉన్నారన్నారు. ప్రణాళిక ప్రకారం రాబోయే పరీక్షలకు తయారు కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో కొర్ర సారయ్య, ఉపాధ్యాయులు ఉన్నారు.

జూడో క్రీడాకారిణికి ఆర్థికసాయం

వరంగల్ కార్పొరేషన్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మణిపూర్ రాష్ట్రంలోని ఇంఫాల్‌లో జరిగే జాతీయస్థాయి జూడో పోటీలకు ఎంపికైన వరంగల్ క్రీడాకారిణి బి.స్పందనకు కుడా చైర్మెన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి ఆర్థిక సాయం అందించారు. శుక్రవారం హనుమకొండలోని తన నివాసంలో స్పందనను పిలిచి రూ. 20వేల ఆర్థికసాయం అందించారు. ఈ సందర్భంగా వెంకట్రాం రెడ్డి మాట్లాడుతూ.. ప్రతిభకు పేదరికం అడ్డుకాదని అన్నారు. జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి జిల్లా కీర్తిని చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జూడో అసోసియేషన్ అధ్యక్షుడు కైలాసం యాదవ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సంతోష్‌కుమార్, టెక్నికల్ కౌన్సిల్ కార్యదర్శి నాగరాజు, సభ్యులు సుధాకర్ పాల్గొన్నారు.

కేంద్రం కార్మిక హక్కులను హరిస్తే సహించం

కేయూ క్యాంపస్ డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ 29చట్టాల రద్దు చేసిందని ఆల్ ఇండియా యూనివర్సిటీ ఉద్యోగుల సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ పుల్లా శ్రీనివాస్ ధ్వజమెత్తారు. శుక్రవారం కేయూలోని సాంకేతిక ఉద్యోగుల సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో పుల్లా శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు.

ఆంధ్రజ్యోతి సదా మీ సేవలో...
దమ్మున్న వార్తలతో అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా !
పత్రికా పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా మాకు ఫోన్ చేసి చెప్పవచ్చును. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా వుంటారు.
సంప్రదించగలరు : వరంగల్
Warangal ACO - 9985410955,
Wardhannapet SR - 9030847926
Warangal -2 SR- 9701312297,
Narsampet SR -9703493220, ACM - 9985411664